# భారత్ శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 256 | హైదరాబాద్ | సోమవారం 06-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

నీటి సంరక్షణ
## 100 రోజుల యాక్షన్ ప్లాన్



‘టీఆర్ఎస్’ పేరుతో
## కవిత కొత్త పార్టీ?

- కవిత కొత్త పార్టీకి ‘టీఆర్ఎస్’ పేరు పెట్టే యోచన
- ఈ నెల 25న పార్టీ ఆవిర్భావం.. జయశంకర్ సిద్ధాంతాలే స్ఫూర్తి
- జెండాలో గులాబీ రంగు ఉండదు.. కాంగ్రెస్‌తోనే ప్రధాన పోరు అన్న కవిత
- మహిళా రిజర్వేషన్ వస్తే సిద్దిపేట లేదా గజ్వేల్ నుంచి పోటీ చేసే అవకాశం

11లో

హైకోర్టు కొత్త భవనం
# శంకుస్థాపన చేసిన సీజేఐ

- రాజేంద్రనగర్‌లో తెలంగాణ హైకోర్టు జోన్- 2 భవనానికి శంకుస్థాపన
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతుల మీదుగా కార్యక్రమం
- ప్రజాస్వామ్యానికి ప్రతీకగా కొత్త భవనం నిలుస్తుందన్న సీఎం రేవంత్
- 2027 డిసెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యం

11లో






11

ఇరాన్ సంచలన నిర్ణయం
## రికార్డు స్థాయిలో నెట్ కట్!

- ఇరాన్‌లో 37 రోజులుగా కొనసాగుతున్న ఇంటర్నెట్ షట్‌డౌన్
- చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయస్థాయి బ్లాక్‌అవుట్‌గా నెట్‌బ్లాక్స్ వెల్లడి
- అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్యల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం
- వీపీఎన్, శాటిలైట్ కనెక్షన్లపై కూడా కఠిన ఆంక్షలు
- బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు

హైదరాబాద్‌లో
## మెగా బస్ టెర్మినల్!

- జీడిమెట్ల గాజులరామారంలో 100 ఎకరాల్లో భారీ బస్ టెర్మినల్
- అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరుగా టెర్మినల్స్ నిర్మాణం
- ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రూపకల్పన
- ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక డిపో, చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు
- టీజీఎస్ఆర్టీసీకి భూమి కేటాయించిన మేడ్చల్ జిల్లా యంత్రాంగం




11లో

మళ్లీ ఇరాన్ ఆయిల్
## కేంద్రం గ్రీన్ సిగ్నల్

11లో




- పశ్చిమాసియా సంక్షోభంతో సరఫరా సమస్యలే కారణం
- ఇరాన్ నుంచి దిగుమతులను ధ్రువీకరించిన కేంద్ర పెట్రోలియం శాఖ
- మంగళూరు పోర్టుకు చేరిన 44,000 టన్నుల ఇరానియన్ ఎల్‌పీజీ





- జోనల్ కమిషనర్ పర్యవేక్షణ శూన్యం.. నిర్వీర్యమైన పౌర సమాచార వ్యవస్థ
- ట్యాక్స్ నుంచి టౌన్ ప్లానింగ్ వరకు అంతా ‘మాముల్లే’... ఎస్టీఎఫ్ ఊసేది?
- అభివృద్ధి పనులు, ప్రజా సమాచారం ప్రెస్ నోట్లు రిలీజ్ చేయని దౌర్భాగ్యం..!
- (ఎం.ఎం.సి) మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి , మున్సిపల్ కార్యదర్శి జేయేష్ రంజన్, మున్సిపల్ శాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సాధించాలంటూ : స్థానిక ప్రజల డిమాండ్..

12లో




- పదేళ్లు దాటినా తేలని సీపీఎస్ లెక్కలు
- యూనిఫాం లేదు.. కుట్టు కూలీ రాదు
- ప్రమోషన్ల కోసం ఎదురుచూపులు.. స్పెషల్ ఆఫీసర్‌కు ఎంప్లాయీస్ వినతి

10లో



# రాష్ట్రాల్లో చట్టంగా మారుతున్న యూసీసీ

దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర అసెంబ్లీలు యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుకు వరుసగా ఇప్పుడు అది చట్టంగా మారనుంది. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అవసరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు. ఒకే కుటుంబంలో ఇద్దరికి భిన్నమైన నిబంధనలు వర్తించకూడదు. అసలు ఒకే ఇంట్లో రెండు విధానాలు ఎలా సాధ్యం?” అని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఒకవేళ ఒకే ఇంట్లోని కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు రెండు రకాల చట్టాలుంటే, ఆ ఇల్లు నడవదు” అని అన్నారు. చట్టం కూడా సమానత్వం గురించే మాట్లాడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మోదీ అన్నారు. ఈ బిల్లు మహిళలకు ప్రయోజనకరమని ప్రజావేదికల పైనా, మీడియాతోనూ, శాసనసభలోనూ మంత్రులు పదేపదే చెబుతున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందాక, గుజరాత్‌లో మహిళల స్థితిగతులు, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌ల గురించి కూడా చర్చ మొదలైంది. ఈ బిల్లు వల్ల మహిళలకు పెద్దగా ప్రయోజనం ఉండదని, పైగా సామాజిక సమస్యలు పెరుగుతాయని కొందరు నిపుణుల అభిప్రాయం. మరోవైపు, అణగారిన వర్గాల మహిళలకు ఈ బిల్లు వల్ల మేలు జరుగుతుందని మరికొందరు అంటున్నారు. యూనిఫాం సివిల్ కోడ్ బిల్లులో మహిళల కోసం ఉన్న ముఖ్యమైన నిబంధనలు ఏమిటి, వారికి ఎలాంటి కొత్త హక్కులు కల్పించబోతున్నారు? నిపుణులు ఏమంటున్నారు? ప్రతి మహిళకు వారసత్వ ఆస్తిలో సమాన వాటా లభిస్తుంది. మతం ఆధారంగా మహిళల కోసం ఎటువంటి ప్రత్యేక నిబంధనలు ఉండవుసామాజిక సంప్రదాయాల ప్రకారం ఇచ్చే విడాకులు కాకుండా, కోర్టు ద్వారా మంజూరయ్యే విడాకులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. వివాహం ప్రతి మతంలో వారి ఆచారాల ప్రకారం చేసుకోవచ్చు, కానీ వివాహం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరి. లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న మహిళను భాగస్వామి వదిలేస్తే, ఆమెకు భరణం పొందే హక్కు ఉంటుంది, వారికి పుట్టిన బిడ్డకు వారసత్వ హక్కులు లభిస్తాయి. వారసత్వ ఆస్తికి సంబంధించి ఎటువంటి వీలునామా రాయకపోతే స్థిరాస్తులు, చరాస్తులలో మహిళకు సమాన హక్కు లభిస్తుంది. ఏ మతంవారైనా సరే ఒక భార్య ఉండగా రెండో వివాహం చేసుకోకూడదనే నియమం తీసుకొచ్చారు. భర్త విడిచిపెట్టిన మహిళలకు న్యాయం చేసే అంశం కూడా ఈ బిల్లులో ఉంది. కోర్టు ద్వారానే కచ్చితంగా విడాకులు తీసుకోవాలనే నిబంధన గురించి రిటైర్డ్ జడ్జి జ్యోత్స్నా యాజ్ఞిక్ మాట్లాడారు. ”యూనిఫాం సివిల్ కోడ్‌లో సామాజిక పద్ధతుల్లో ఇచ్చే విడాకులను అంగీకరించే బదులు, కోర్టు ద్వారానే విడాకులు తీసుకోవడం తప్పనిసరి చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, ఫ్యామిలీ కోర్టులలో ఇప్పటికే విడాకుల కేసులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అటువంటప్పుడు రాబోయే రోజుల్లో విడాకుల కేసుల భారం మరింత పెరుగుతుంది” అన్నారు యాజ్ఞిక్. ”ప్రస్తుతం చాలా కులాల్లో సామాజిక పద్ధతుల్లో జరిగే విడాకులు ఇకపై చెల్లకుండా పోతాయి. దీనివల్ల ఫ్యామిలీ కోర్టుల్లో కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని కేసుల్లో తక్కువ వయసున్న అమ్మాయిలు లేదా అబ్బాయిల విడాకుల పిటిషన్లు సరైనవే అయినప్పటికీ, ఇటువంటి పరిస్థితుల్లో కేసులు సుదీర్ఘకాలం కొనసాగుతాయి. దీనివల్ల విడాకుల తర్వాత తిరిగి వివాహం చేసుకునే అవకాశం చాలామందికి తగ్గిపోతుంది” అని జ్యోత్స్నా యాజ్ఞిక్ చెప్పారు. ”చాలా సమాజాలలో ‘లేఖణి’, ‘సాటాపాటా’ వంటి ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇటువంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా జరిగే విడాకుల ప్రక్రియ దుర్వినియోగమవుతున్నట్లు 2021 చివరిలో గుజరాత్ హైకోర్టులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ నానావతి ధర్మాసనం గుర్తించింది. అయినప్పటికీ, నేటికీ ఈ పద్ధతులు కొనసాగుతున్నాయి. తక్కువ చదువుకున్నవారు, ఆత్మగౌరవం కోసం విడాకులు తీసుకునే మహిళలు ఈ పద్ధతుల ద్వారా విడాకులు పొందినా స్వల్ప కాలంలోనే మరో వివాహం చేసుకోగలుగుతున్నారు. ఇప్పుడు కోర్టులలో ఇటువంటి కేసుల భారం పెరిగి, న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉంటే, కొన్ని కులాలకు చెందిన మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది” అని ఆమె అభిప్రాయపడ్డారు. ”మహిళలకు అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏదైనా ఉందంటే, అది లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌కు గుర్తింపునివ్వడమే. ఈ సంబంధాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేశారు. గతంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉండేవారు సమాజానికి భయపడేవారు. కానీ ఇప్పుడు బహిరంగంగా, చట్టబద్ధంగా ఇటువంటి సంబంధాల్లో ఉండవచ్చు. కొత్త తరంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లకు ఈ విధంగా గుర్తింపు లభిస్తే, సమాజాన్ని ఏకంగా ఉంచే వివాహ వ్యవస్థ బలహీనపడిపోతుంది. ఇది రాబోయే రోజుల్లో ప్రమాదకరం'' అని న్యాయవాది పూజా ప్రజాపతి అభిప్రాయపడ్డారు”లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ద్వారా జన్మించిన బిడ్డకు కూడా హక్కులు కల్పించే అంశం ఈ చట్టంలో ఉంది. ఈ సంబంధాల వల్ల కలిగే పిల్లల విషయంలో స్త్రీ, పురుషుల మధ్య కొత్త చట్టపరమైన వివాదాలు తలెత్తుతాయి. లివ్-ఇన్‌లో ఉన్న మహిళపై ఆరోపణలు వస్తే, కొత్త గొడవలు మొదలయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మహిళలకు ఎక్కువ నష్టం కలగవచ్చు. అంతేకాకుండా, 18 నుంచి 21 ఏళ్ల లోపు యువతీ యువకులు లివ్-ఇన్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలనే నిబంధన ఉంది. దీనివల్ల కొత్త సామాజిక సంఘర్షణలు మొదలవుతాయి. ఈ యూనిఫాం సివిల్ కోడ్ వల్ల దీర్ఘకాలంలో ప్రయోజనం కంటే వివాహ వ్యవస్థకే ముప్పు పొంచి ఉంది'' అని చెప్పారు. యూనిఫాం సివిల్ కోడ్ ద్వారా విడాకుల కేసుల్లో మహిళలకు తక్షణమే భరణం అందడం, వివాహం జరిగిన ఏడాది తర్వాతే విడాకుల కేసు దాఖలు చేయాలనే నిబంధనలు మంచి పరిణామాలే.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

శ్రీకాకుళం ఏప్రిల్ 5

శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోగా.. దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మా దేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులతో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యామలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

అద్దె కార్యాలయం రెడీ

విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నాయి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది. మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబంధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు. మరో భాగాన్ని ఒడిస్సాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే డివిజన్ పరిధిలోకి శ్రీకాకుళం జిల్లాలో

# అమరావతి అసలు చాలెంజ్ మొదలు

విజయవాడ, ఏప్రిల్ 5

అమరావతి రాజధాని అంశంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకువచ్చాయి. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో ఈ రాజధానికి చట్టబద్ధత లభించిందనే భావన బలపడింది.



దీంతో ఇప్పటివరకు ఉన్న అనుమానాలు, సందేహాలు చాలా వరకు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అమరావతిని ఇక ఎవ్వరూ మార్చలేరనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ నిర్ణయాన్ని మార్చడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి నుంచి అసలు సవాలు అభివృద్ధి దిశగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం మీద భారీ బాధ్యత ఉంది. అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాలు సేకరించబడ్డాయి. ఇప్పుడు ఆ భూముల్లో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ పరంగా సచివాలయం , అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు నివాస సముదాయాలు నిర్మించాల్సి ఉంది. ఇవి ప్రారంభమైతే పరిపాలన క్రమంగా అమరావతికి మారే అవకాశం ఉంటుంది. అయితే అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించాలి. వారికి కేటాయించిన భూముల్లో వేగంగా నిర్మాణాలు జరిగితేనే నగరానికి నిజమైన రూపం వస్తుంది. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా జనసంచారం పెరిగితే అమరావతి ఒక జీవంతో నిండిన నగరంగా మారుతుంది. ఒక నగరం ఎదగాలంటే ఫ్లోటింగ్ పాపులేషన్ ( చాలా ముఖ్యం. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, విద్యా సౌకర్యాలు ఉన్నచోటే ప్రజలు చేరతారు. అందుకే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలను ఆకర్షించడం అవసరం. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక ప్రణాళికతో క్రమంగా ముందుకు వెళ్లాలి. పాలకుల చిత్తశుద్ధి, పట్టుదల ఈ విషయంలో చాలా కీలకం. రైతులకు ఇచ్చే రీటర్న్ ప్లాట్లు కూడా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారు తమ భూముల్లో నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రాంతంలో చురుకుదనం పెరుగుతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులు అక్కడే నివసించేలా ప్రోత్సహిస్తే నగరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వం సరైన ప్రోత్సాహాలు, సౌకర్యాలు అందిస్తే ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది. రాజకీయంగా చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించింది. అమరావతికి వ్యతిరేకం కాదని చెబుతూ, అభివృద్ధి ఖర్చులపై సందేహాలు వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై ప్రజలు ఇప్పటికే 2024 ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వారి అభిప్రాయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఇప్పుడు అందరి దృష్టి కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఉంది. అమరావతిని విజయవంతంగా అభివృద్ధి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉంది. ఈ అవకాశం ప్రతి నాయకుడికి రాదు. అందుకే ఈ బాధ్యతను ఎలా నిర్వర్తిస్తారన్నది కీలకం. మొత్తంగా చూస్తే అమరావతి భవిష్యత్తు ఇప్పుడు కార్యాచరణపై ఆధారపడి ఉంది. సరైన దిశలో అడుగులు వేస్తే ఇది దేశంలోనే ఒక మోడల్ క్యాపిటల్‌గా నిలవొచ్చు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తున్నాడనే విషయం గుర్తుంచుకోవాలి.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

విజయవాడ, ఏప్రిల్ 5

ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు. రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది. వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు. పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

# మంత్రలయానికి మంచి రోజులు

కర్నూలు, ఏప్రిల్ 5

కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు. కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది..

భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు. శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట- చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

=============

# పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

పెద్దపల్లి ఏప్రిల్ 5

గోదావరిఖనిలోని రాజేష్ థియేటర్ వద్ద అతి వేగంగా వచ్చి కరెంట్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అవ్వడంతో, కారులో నలుగురు వ్యక్తులు ఇరుక్కున్నారు. ఈ ప్రమాదంలో శ్రీధర్ అనే సింగరేణి ఉద్యోగి మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన మరో ముగ్గురిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# ఎవరి ట్రాప్‌లో ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 5,

అమరావతి రాజధాని ఎపిసోడ్ లో అధికార టీడీపీ విపక్ష వైసీపీ ఇద్దరూ ఢీ కొడుతున్నారు. ఎవరి ఆలోచనలు వారివిగా ఉన్నాయి. అమరావతి అసాధ్యం అని వైసీపీ అంటూంటే భవిష్యత్తు రాజధాని అని టీడీపీ అంటోంది. ఈ నేపథ్యంలో జగన్ మావిగాన్ పేరుతో ప్లాన్ బీని ప్రకటించారు. ఇక కూటమి అయితే అమరావతి చట్టబద్ధత మీద సంబరాలు చేసుకుంటోంది. వైసీపీని అమరావతి ద్రోహిగా టీడీపీ విమర్శిస్తూంటే వైసీపీ ఏపీకి అమరావతి రాజధాని ఒక అంతులేని కథ యాభై ఏళ్ళు అయినా పూర్తి కాదంటోంది. ఇలా అమరావతి మీద హీటెడ్ డిస్కషన్ తో ఎవరి ట్రాప్ లో ఎవరు పడుతున్నారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. గడచిన మూడు రోజులుగా వైసీపీ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు దాని కంటే ముందు మార్చి 28న అమరావతికి చట్టబద్ధత కోసం ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కూడా వైసీపీ తీరు మీదనే కూటమి ఎమ్మెల్యేలు మంత్రులు విరుచుకుపడ్డారు. ఈ సమావేశానికి వైసీపీ గైర్ హాజరు అయింది. నిజానికి వైసీపీ వస్తుందని ఒక దశలో అంతా అనుకున్నారు. కానీ అది జరగలేదు. అలా వైసీపీ వ్యూహాత్మకంగా సాగించిన అమరావతి రాజధాని ఎపిసోడ్ లో తనదైన ఎత్తుగడలు పార్లమెంట్ సాక్షిగా పదును తేరాయి. దాంతో టీడీపీకి ఇది ఇబ్బందికరంగా మారిందా అన్న చర్చ వస్తోంది. ఏపీలో రెండు పార్టీలు దశాబ్దాల రాజకీయ వైరం అన్నది అయిదు కోట్ల మంది ప్రజలకు తెలిసిందే. కానీ దేశమంతా చూసే పార్లమెంట్ లో వైసీపీ వ్యవహరించిన తీరు అయితే టీడీపీని ఇబ్బంది పెట్టిందనే అంటున్నారు. మొత్తం యాభై పార్టీలు కలసి అమరావతి రాజధానికి మద్దతుగా నిలిస్తే వైసీపీ మాత్రం వ్యతిరేకించి వాకౌట్ చేసింది. పైగా ఏపీకి చెందిన ఒక పార్టీ అమరావతి రాజధాని విషయంలో తాము ససేమిరా మద్దతు ఇవ్వమని అక్కడ రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఎలుగెత్తి చాటింది. అయితే బిల్లు పాస్ అయింది కానీ ఈ విషయం అయితే చర్చకు జాతీయ స్థాయిలోనూ వచ్చింది. ఇదే ఇపుడు టీడీపీని మరింతగా ఇరిటేట్ చేస్తోందా అన్నదే చర్చ. బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ మీద నిప్పులు చెరిగారు. ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. కొందరికి రాష్ట్రం గురించి తెలియదని రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్ధత కల్పించే బిల్లుకు సహకరించాయి, అనుకూలంగా ఓటేశాయని బాబు గుర్తు చేశారు. ఏపీలో ఓట్లు పొంది ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారని బాబు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారని అన్నారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే వైసీపీ మాత్రం మరో వైపు నిలిచిందని బాబు విమర్శించారు. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో వైసీపీ ఆలోచిస్తోందని బాబు ఫైర్ అయ్యారు. కుట్రలు..కుతంత్రాలు : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడిందని బాబు విమర్శించారు. అమరావతి మీద వైసీపీ వారు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీసారీ మారుస్తామంటే ఎలా అని బాబు ప్రశ్నించరు. దీనికి అర్థం ఉంటుందా అని నిలదీశారు. శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా అని జగన్ మీద గుస్సా అయ్యారు. ఇదేం రాజకీయమని అంటూనే ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం అని బాబు అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కూడా అవహేళన చేసి మాట్లాడతారా అని ఆయన ప్రశ్నించారు. ఏకంగా ప్రజలకు, ప్రజాధనానికి నష్టం జరిగేలా వ్యవహరిస్తారా అని బాబు గద్దించారు. ప్రజలకు సంక్షేమం, జీవన ప్రమాణాలను కల్పించటంపైనే ఎవరైనా మాట్లాడుకోవాలి కానీ ఇలాంటి వారి పట్ల మాట్లాడటం కూడా అనవసరమని బాబు చివరికి అభిప్రాయపడ్డారు. సవాల్ గా తీసుకోవాల్సిందే : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వ్యతిరేకించింది అన్నది టీడీపీ అభిప్రాయంగా ఉంది. అయితే వైసీపీ తన స్టాండ్ చెప్పేసింది, ఆ మీదట ప్రజలు ఆ పార్టీ విషయంలో నిర్ణయించుకుంటారు. వైసీపీ అమరావతి నిర్మాణం అసాధ్యం అని అంటోంది. దానిని సవాల్ గా తీసుకుని టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేయాలి, వైసీపీని విమర్శిస్తూ కూర్చుంటే వారి వ్యూహంలోనే చిక్కుకున్నట్లు అవుతుందని అంటున్నారు. ఈ రోజున అయితే వైసీపీ మాటలను పక్కన పెట్టి మరీ అయిదు కోట్ల మంది ప్రజలు కూటమి వైపు చూస్తున్నారు. మరి కూటమి అమరావతికి ఒక రూపూ షేపూ తేవడం మీదనే అందరి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నది మరవరాదు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## హర్మ్యూజ్‌ను తెరవడానికి 35 దేశాలు ప్రయత్నాలు.. భారత్‌కు ఆహ్వానంపై స్పందించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5

ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడం లేదని నాటో సహా మిత్ర దేశాలపై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ కాలుగాలిన పిల్లిలా చిందులు వేస్తున్నారు. నాటో నుంచి అమెరికా వైదొలగుతుందని ఆయన బెదిరింపులకు దిగారు. బ్రిటన్ మాత్రం ఈ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పింది. అవసరమైతే హర్మ్యూజ్ తెరవడానికి దౌత్య మార్గాల్లో ప్రయత్నిస్తామని ప్రకటన చేసింది. దీంతో 35 దేశాలతో సమావేశం నిర్వహిస్తుండగా.. దీనికి భారత్‌ను ఆహ్వానించింది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దాదాపు మూసివేసిన హర్మ్యూజ్ జల సంధిని తెరిపించడానికి యూకే నాయకత్వంలోని 35 దేశాలు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్‌కు ఆహ్వానం అందినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వర్చువల్‌గా హాజరవుతారని ఆయన తెలిపారు. ‘ హర్మ్యూజ్ జల సంధి అంశంపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్ సహా పలు దేశాలను యూకే ఆహ్వానించింది.. భారత తరఫున విదేశాంగ కార్యదర్శి హాజరవుతారు’ అని జైస్వాల్ తెలిపారు.చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సహా ఇంధనం మోసుకొచ్చే నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఇరాన్, ఇతర దేశాలతో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.. గత కొన్ని రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా భారత్‌కు చెందిన ఆరు ట్యాంకర్లు హర్మ్యూజ్‌ను సురక్షితంగా దాటాయి.. నిరంతరం సంబంధిత పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం” అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు హర్మ్యూజ్ అత్యంత కీలకమైంది. దీని ద్వారానే ప్రపంచ ఐదో వంతు ఇంధనం సరఫరా అవుతుండగా.. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం, ఎల్ఎన్జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం హర్మ్యూజ్ నుంచే వస్తుంది.ఈ జలసంధిని తిరిగి తెరవడం తన కీలక ప్రాధాన్యతలలో ఒకటని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట మార్చారు. యూకేతో సహా అమెరికా మిత్రదేశాలను వారి చమురును వారే సమకూర్చుకోవాలని కోరారు. ఇకపై అమెరికా వారికి సహాయం చేయదని ఆయన నొక్కి చెప్పారు. అమెరికాకు అండగా నిలవని దేశాలకు.. తాము కూడా సహాయం చేయబోమని పేర్కొన్నారు. యూకే వంటి దేశాలకు రెండే మార్గాలున్నాయని ఒకటి ఇంధనం పుష్కలంగా ఉన్న తమ నుంచి ఆయిల్ కొనాలని.. రెండు ధైర్యం ఉంటే హర్మ్యూజ్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని బెదిరింపులకు దిగారు.

## డేంజర్ లో డ్యామ్

కర్నూలు, ఏప్రిల్ 5

శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్ఏ) టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్ఏ ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు.శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్లు కింద అప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది. గేట్లు ఎత్తి నీళ్లు విడుదల చేసిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు కిందపడటంతో ఇలా పెద్ద గొయ్యి ఏర్పడింది. అలా వెంటనే అధికారులు స్పందించి ఈ ప్లంజ్‌పూల్ విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేశారు. 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. ఆ తర్వాత చిన్న, చిన్న మరమ్మతులు మాత్రం చేయించారు. ఈ ప్లంజ్ పూల్ విషయంలో ఆందోళన వ్యక్తం కావడంతో ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసింది.. నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది.. వారంతా ప్రాజెక్టును పరిశీలించారు. తాజాగా సీడీఎస్ఈ టీమ్ ప్రాజెక్టును పరిశీలించి పలు కీలక సూచనలు చేసింది.

# మైనార్టీలే గెలుపు డిసైడ్...

తిరువనంతపురం, ఏప్రిల 5

కేరళ జనాభాలో ముస్లింలు సుమారు 26 శాతం, క్రైస్తవులు సుమారు 18 శాతం... కలిపి దాదాపు 45 శాతం పైగా ఉన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు తరచుగా హిందూ-ముస్లిం ధ్రువీకరణ చుట్టూ తిరుగుతుంటే, కేరళలో మాత్రం ఈ రెండు మైనారిటీ వర్గాల మొగ్గు ఎటువైపు ఉంటే ఆ కూటమి అధికార పీఠాన్ని అధిరోహిస్తుంది. దశాబ్దాలుగా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఈ వర్గాలే కొండంత అండగా ఉంటూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలు కాంగ్రెస్ కూటమిలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లు గంపగుత్తగా యూడీఎఫ్‌కే పడేవి.ఉత్తర కేరళలోని మలప్పురం , వయనాడ్ జిల్లాలు మైనారిటీ రాజకీయాలకు కేంద్రబిందువులు. మలప్పురంలో ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో ఇక్కడ ముస్లిం లీగ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అలాగే వయనాడ్ వంటి చోట్ల ముస్లిం, క్రైస్తవ ఓటర్ల కలయిక అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తుంది. ఈ జిల్లాల్లో మెజారిటీ స్థానాలను సాధించకుండా ఏ కూటమి కూడా తిరువనంతపురంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసాధ్యం. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుండి పోటీ చేయడం కూడా ఈ మైనారిటీ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని చేసిన వ్యూహమే. ప్రస్తుతం ప్రియాంకాగాంధీ వయనాడ్ ఎంపీగా ఉన్నారు. గతంలో మైనారిటీ ఓట్లు కేవలం కాంగ్రెస్ సొత్తని భావించేవారు, కానీ ఇటీవలి కాలంలో ఎల్డీఎఫ్ ఈ కోటలోకి చొచ్చుకెళ్లింది. మతతత్వ శక్తులను అడ్డుకోగల ఏకైక శక్తి కమ్యూనిస్టులేననే ప్రచారంతో ముస్లిం యువతను ఎల్డీఎఫ్ ఆకట్టుకుంది. అలాగే కేరళ కాంగ్రెస్ ఎం వంటి క్రైస్తవ ప్రాధాన్యత గల పార్టీని తమ కూటమిలోకి చేర్చుకోవడం ద్వారా మధ్య కేరళలోని క్రైస్తవ ఓటు బ్యాంకులో ఎల్డీఎఫ్ పట్టు సాధించింది. 2021లో ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి గెలవడానికి ఈ మైనారిటీ ఓట్ల చీలిక , మళ్లింపు ప్రధాన కారణం.ఒకప్పుడు కాంగ్రెస్‌కు వెన్నెముకలా ఉన్న క్రైస్తవ ఓటర్లలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. చర్చిల్లో ఉన్న వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు వారి ఓటింగ్ సరళిని ప్రభావితం చేస్తున్నాయి. జేకోబైట్ చర్చి వంటి వర్గాలు ఎల్డీఎఫ్‌కు మద్దతు తెలపడం యూడీఎఫ్‌కు గట్టి దెబ్బ. అదే సమయంలో, బీజేపీ కూడా క్రైస్తవ నాయకులతో మంతనాలు జరుపుతూ వారిని తమ వైపు తిప్పుకోవడానికి మైనారిటీల మధ్య అసమానతలు వంటి అంశాలను వాడుకుంటోంది.కేరళలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, మైనారిటీల ప్రయోజనాలను విస్మరించడం సాధ్యం కాదు. విద్యా సంస్థలు, మతపరమైన హక్కులు , సంక్షేమ పథకాల కేటాయింపులో ఈ వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతపైనే ఆయా పార్టీల మనుగడ ఆధారపడి ఉంటుంది. ముస్లిం లీగ్ వంటి పార్టీలు యూడీఎఫ్‌లో కింగ్ మేకర్లుగా వ్యవహరిస్తుంటే, ఎల్డీఎఫ్ తనదైన సోషల్ ఇంజనీరింగ్ ద్వారా మైనారిటీ మద్దతును కూడగడుతోంది. కేరళలో మైనారిటీ ఓటు అనేది కేవలం ఒక సంఖ్య కాదు, అది ఆ రాష్ట్ర రాజకీయ సుస్థిరతను నిర్దేశించే ఒక బలమైన శక్తి. రాబోయే ఎన్నికల్లో కూడా మలప్పురం నుండి కొట్టాయం వరకు ఈ వర్గాల మనసు గెలుచుకున్న వారే కేరళ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తారు.

## మళ్లీ 3వ వారంలో పార్లమెంట్ సెషన్స్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5(

కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం.. కొత్త జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి వస్తుందని గతంలో పేర్కొన్నారు. అయితే, తాజా సవరణల ద్వారా ఈ నిబంధనలను సడలించి, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే 33 శాతం మహిళా కోటాను అమలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన వ్యూహం.ఈ ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రతిపాదనల్లో అత్యంత కీలకమైనది లోక్‌సభ స్థానాల పెంపు . ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పెరిగిన స్థానాల్లో సుమారు 273 సీట్లను మొత్తం స్థానాల్లో మూడో వంతు మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న పురుష ఎంపీల ప్రాతినిధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అదనపు స్థానాల ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఇదే తరహా మార్పులను రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. అమలు ప్రక్రియలో ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలుగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు 50 శాతం మేర సీట్లు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒక రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు సాధారణ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్రతిపక్షాల నుంచి వస్తున్న విమర్శలు, సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే పలువురు విపక్ష నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ హడావుడి చేస్తోందని కాంగ్రెస్ వంటి పార్టీలు విమర్శిస్తున్నప్పటికీ, మహిళా సాధికారత విషయంలో వెనక్కి తగ్గకూడదని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది. ఈ ప్రత్యేక సమావేశాలు విజయవంతమైతే, భారత పార్లమెంట్ చరిత్రలో మహిళల ప్రాతినిధ్యం అత్యున్నత స్థాయికి చేరుకోవడం ఖాయం.

## తెగేవరకు లాగుతున్న అరవ

కడప, ఏప్రిల్ 5

జనసేన అంటేనే ఒక భరోసా.. ఒక ప్రశ్న!. సమాజంలోని అబలలు, ఆర్తుల పక్షాన పోరాడతామని ప్రతిన బూనిన పార్టీ. అందుకే.. అనంతపురం నుంచి అనకాపల్లి వరకు జనసేనపై ప్రజలకు గట్టి నమ్మకం.. పవన్ వస్తున్నాడంటే.. తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించే వారు లక్షల్లో ఉన్నారు. అలాంటి ఇమేజ్ సంపాయించుకున్న జనసేనాని, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. కొందరు చేస్తున్న పనుల కారణంగా.. పరువు పోగొట్టుకునే పరిస్థితి వస్తోందని..ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగినిని లోబరుచుకుని.. ఐదు సార్లు అబార్షన్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా బాధితురాలే.. మీడియాముందుకువ చ్చి విషయం చెప్పింది. దీనిపై జనసేన అధినేత విచారణ కమిటీ వేశారు. కానీ.. ఏం తేల్చారో.. ఇప్పటికీ తెలియదు. పోనీ.. అది అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నా.. మరి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేపథ్యంలో మరింత బాధ్యతగా ఉండాలనైనా సూచించాలి. చిలికి చిలికి గాలివానగా మారినట్టు.. తాజాగా బాధితురాలిని.. నడిరోడ్డుపై.. అరవ శ్రీధర్ సమక్షంలోనే.. ఆయన ప్రధాన అనుచరుడు తాతంశెట్టి నాగేంద్ర.. పోలీసుల నుంచి లాఠీని లాక్కుని మరీ చితకబాదడం.. బాధితురాలి వ్యక్తిగత వ్యవహారం అనాలా.. లేక.. అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం అనాలా? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఎదురవుతున్న సమస్య. పూలు కొన్నుకు నేందుకు వచ్చిన బాధితురాలిని గమనించిన ఎమ్మెల్యే వర్గం.. ఆమెను ఉరికించి ఉరికించి చితక్కొట్టడం .. సంచలనంగా మారింది.అక్కడే ఉన్న పోలీసులు(తమ చేతిలో లాఠీని లాక్కున్నా చోద్యం చూశారు)కానీ.. కారులో కూర్చుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కానీ.. ఈ దారుణాన్ని ఆపలేదు. ఇదేసమయంలో బాధితురాలి లాయర్‌ను కూడా చితక్కొట్టి .. ఊరి నుంచి పొమ్మన్నారు. అయితే.. వాస్తవానికి ఈ సమస్య అరవ శ్రీధర్ వ్యక్తిగత మని అనుకున్నా.. అంతిమంగా పార్టీపైనే మచ్చలు , మరకలు పడుతున్నాయి. ఇకనైనా ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలకకపోతే.. అది జనసేననై వ్యతిరేక ప్రచారాన్ని తీసుకువస్తుంది.. పార్టీ పరువుకు కూడా భంగం కలిగిస్తుందనడంలో సందేహం లేదని అంటున్నారు పరిశీలకులు

# కాళేశ్వరం చుట్టూ రాజకీయం

హైదరాబాద్, ఏప్రిల్ 5

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మళ్లీ 'కాళేశ్వరం' చుట్టూ తిరుగుతోంది. నిన్నటి వరకు కేవలం రాష్ట్రానికి పరిమితమైన ఈ వివాదం, ఇప్పుడు పార్లమెంట్ వేదికగా జాతీయ స్థాయి చర్చగా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి నుంచి చేస్తున్న "కూలేశ్వరం" విమర్శలకు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రాజ్యసభలో ఇచ్చిన సమాధానం ఒక ఆయుధంలా మారింది. దీంతో అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పకడ్బందీగా వేస్తున్న వ్యూహాల మధ్య బీఆర్ఎస్ ఆత్మరక్షణలో పడిపోయింది.రాజ్యసభలో అమరావతిపై చర్చ జరుగుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎంపీలు అడ్డుతగలడం వికటించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దీనిపై ఘాటుగా స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయిందని కుండబద్దలు కొట్టారు. ప్లానింగ్, డిజైన్ లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని కేంద్రం అధికారికంగా ప్రకటించడం బీఆర్ఎస్‌కు చావుదెబ్బ వంటిది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏవైతే ఆరోపణలు చేస్తోందో, వాటన్నింటినీ కేంద్రం ధ్రువీకరించినట్లయింది.సాధారణంగా తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటాయి. కానీ, కాళేశ్వరం విషయంలో మాత్రం ఈ రెండు పార్టీల వాదన ఒకేలా ఉంది. కాళేశ్వరం ఒక అవినీతి తిమింగలమని, దీనివల్ల తెలంగాణకు ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని రేవంత్ రెడ్డి వాదిస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం కాళేశ్వరాన్ని గత ప్రభుత్వం ఒక ఏటీఎం లాగా వాడుకుందని, కేవలం కమీషన్ల కోసమే రీ-డిజైనింగ్ పేరుతో వేల కోట్లు అదనంగా ఖర్చు చేశారని విమర్శించారు. ఢిల్లీ వేదికగా బీఆర్ఎస్ ఇమేజ్‌ను దెబ్బతీయడంలో బీజేపీ సక్సెస్ కాగా, దానిని రాష్ట్రంలో పొలిటికల్ మైలేజీగా మార్చుకోవడంలో రేవంత్ రెడ్డి దూకుడు ప్రదర్శిస్తున్నారు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికలు ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లీకేజీలు బయటపడటం సాంకేతిక వైఫల్యాలు మాత్రమే కాదు, అవి రాజకీయ వైఫల్యాలుగా ముద్రపడ్డాయి. పార్లమెంట్‌లో అమరావతి అంశంపై మాట్లాడబోయి, కాళేశ్వరం అంశాన్ని తెరపైకి తెచ్చి బీఆర్ఎస్ ఎంపీలు సెల్ఫ్ గోల్ చేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం కాళేశ్వరంపై అటు రాష్ట్రంలో విజిలెన్స్ విచారణ, ఇటు కేంద్ర సంస్థల నివేదికలు కొనసాగుతున్నాయి. "లక్ష కోట్లు నీళ్లపాలు" అనే మాట బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. దీనిని కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు వర్కవుట్ కావట్లేదు. ప్రాజెక్టు వైఫల్యంపై సమాధానం చెప్పలేక, అటు కాంగ్రెస్ ఇటు బీజేపీలను ఎదుర్కోలేక గులాబీ దళం ప్రస్తుతం రక్షణలో పడిపోయింది.

# బెర్త్ కోసం వ్యూహాలు

హైదరాబాద్, ఏప్రిల్ 5

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి దృష్టి మంత్రివర్గ విస్తరణపైనే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని సర్కారులో మార్పులు జరుగుతాయనే అంశంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుత పరిస్థితులు, పార్టీ వ్యూహాలను విశ్లేషిస్తే, ఈ విస్తరణ అంశం ఎందుకు ఆసక్తికరంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.తెలంగాణ మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వాస్తవానికి, ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ ఖాళీలను భర్తీ చేస్తారని, మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ఈ ప్రక్రియ వేగవంతం అవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, తాజా పరిణామాల దృష్ట్యా ఈ విస్తరణ ప్రస్తుతానికి వాయిదా పడినట్లు తెలుస్తోంది.మంత్రివర్గ విస్తరణ వాయిదా పడటానికి ప్రధాన కారణం ఐదు రాష్ట్రాల ఎన్నికలేనని సమాచారం. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్టానం కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. ముఖ్యంగా కేరళలో అధికారంలోకి వస్తామనే ధీమాతో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకత్వం, అక్కడ ప్రచారంలో నిమగ్నమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు కూడా కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ఈ కీలక సమయంలో మంత్రివర్గ విస్తరణ వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీ దృష్టి మళ్లుతుందని అధిష్టానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.కేవలం రెండు ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, మంత్రివర్గంలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరును బేరీజు వేసి, అవసరమైతే ఒకరిద్దరిని తప్పించి కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావాల్సి ఉంది. అయితే, ఈ మార్పుల వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు లేదా అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్త పడాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.విస్తరణ వార్తలతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. పదవి దక్కుతుందని ఆశపడ్డ నాయకులు విస్తరణ వాయిదా పడటంతో కొంత నిరాశకు గురైనప్పటికీ, తమ ప్రయత్నాలను మాత్రం కొనసాగిస్తూనే ఉన్నారు. కొందరిలో రిలాక్స్ కనిపిస్తుంటే, మరికొందరిలో టెన్షన్ పెరుగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతే తెలంగాణలో కేబినెట్ విస్తరణపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.మొత్తానికి, తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కాకుండా, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ఎన్నికల వ్యూహాలతో ముడిపడి ఉంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సందడి ముగిసిన తర్వాతే రేవంత్ రెడ్డి తన టీమ్ లో ఎవరికి చోటు కల్పిస్తారు, ఎవరిని మారుస్తారనేది స్పష్టమవుతుంది. అప్పటి వరకు ఆశావహులు వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.

# వైఎస్ బాటలనే రేవంత్

## సలహాదారుడిగా వేం నరేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ ,ఏప్రిల్ 5

ముఖ్యమంత్రికి నీడలాగ ఉండే పోస్ట్. తెలంగాణలో ఆ కీలక పదవి ఎవరికి దక్కబోతోంది? సీఎం సన్నిహితుడు రాజీనామా చేసిన ఆ పోస్టు దక్కేదెవరికి? ఆ పదవి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మనసులో ఏముంది? ఇప్పుడిదే అధికార కాంగ్రెస్‌తో పాటు రాజకీయవర్గాల్లో జరుగుతున్న చర్చ. రేవంత్ రెడ్డి స్నేహితుడు వేం నరేందర్ రెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారన్నదే ఆసక్తికరంగా మారింది. అత్యంత కీలకమైన ప్రభుత్వ సలహాదారు పదవి అంశంలో ముఖ్యమంత్రి మదిలో ఏముందనేది ఉత్కంఠ రేపుతోంది. వేం నరేందర్ రెడ్డి ప్లేస్‌లో మరొకరిని నియమిస్తారా? అసలు సలహాదారుల పదవిపై సీఎం ఆలోచన ఏంటి?తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎలక్ట్ అయ్యారు. దీంతో వేం నరేందర్ రెడ్డి రాజీనామా చేసిన సలహాదారు పోస్ట్‌ను ఎవరితో భర్తీ చేస్తారన్న అంశం అధికార కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది. తెలంగాణ ప్రభుత్వంలో ఎంతమంది సలహాదారులు ఉన్నా వేం నరేందర్‌రెడ్డికి ఉన్న ప్రాముఖ్యత వేరుగా ఉంటూ వచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడే కాకుండా..ఆయనకు అత్యంత నమ్మకస్తుడు కూడా.ఏ విషయాన్నైనా నేరుగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగలిగిన చనువు, చొరవ ఒక్క వేం నరేందర్ రెడ్డికే ఉన్నాయి. అందుకే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వేం నరేందర్ రెడ్డిని తన రాజకీయ సలహాదారుగా నియమించుకున్నారు. అయితే రాజ్యసభ ఎంపీగా నామినేషన్ వేయడానికి ముందే ప్రభుత్వ సలహాదారు పదవికి రిజైన్ చేశారాయన. దీంతో ఇప్పుడు వేం నరేందర్ రెడ్డి స్థానంలో వచ్చే సలహాదారు ఎవరనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా జరుగుతోంది.రేవంత్ రెడ్డితో సాన్నిహిత్యం విషయంలో వేం నరేందర్ రెడ్డి స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. కానీ ఆయన రాజీనామా చేసిన ప్రభుత్వ సలహాదారు పదవిపై మాత్రం చాలా మందే ఆశలు పెట్టుకున్నారట. ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండే కొందరు నేతలు గవర్నమెంట్ అడ్వైజర్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారట. తమ మనసులోని మాటను కొందరు ఇప్పటికే రేవంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అయితే సీఎం మాత్రం ఇప్పటివరకు ఎవరికీ హామీ ఇవ్వలేదని అంటున్నారు.ఇక ఈ మధ్య ప్రభుత్వ సలహదారు నియామకం విషయంలో కాస్త కాంట్రవర్సీ చర్చ జరుగుతోంది. ఈ మధ్యే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీమంత్రి జీవన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా సలహాదారులనే టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. వేం నరేందర్ రెడ్డి..పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎవరంటూ మండిపడ్డారు. వాళ్లిచ్చిన సలహాలేంటి అంటూ ప్రశ్నించారు. దీంతో అడ్వైజర్ల అంశంలో విమర్శలు రాకుండా చూసుకోవాలనే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు చర్చ జరుగుతోంది.ప్రస్తుతం వేం నరేందర్ రెడ్డి రాజీనామా చేసిన సలహాదారు పోస్టు చాలా కీలకమని చెప్పొచ్చు. సీఎంకు రాజకీయ సలహాదారుగా ఉండే ఈ పోస్టులో అత్యంత నమ్మకమైన వ్యక్తిని పెట్టుకుంటారు. సీఎంకు ఎక్కడా ఎలాంటి రిమార్క్ రాకుండా చూడాల్సిన బాధ్యత ఈ పోస్టులో ఉండేవారికి ఉంటుంది. అందుకే కీలకమైన పోస్టు విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. గతంలో కాంగ్రెస్



ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ ఉన్నప్పుడు కేవీపీ రామచందర్‌రావు కూడా సేమ్ టు సేమ్ వేం నరేందర్ రెడ్డి రోల్‌ను పోషించారు. అప్పట్లో కేవీపీ రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన తర్వాత..రాష్ట్ర ప్రభుత్వంలో కీరోల్‌లో కంటిన్యూ అయ్యారు.వైఎస్..కేవీపీని నమ్మినంతగా మరే నేతను నమ్మలేదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా సేమ్ సిచువేషన్‌ను కంటిన్యూ చేసేలా ఉందనే చర్చ కూడా బలంగా వినిపిస్తోంది. పొలిటికల్ అడ్వైజరీ పోస్ట్‌ను కూడా ఎవరికి ఇవ్వకుండా..ఇన్ డైరెక్ట్‌గా వేం నరేందర్ రెడ్డినే కొనసాగిస్తారనే చర్చ కూడా జరుగుతుంది. సలహాదారు పోస్ట్ విషయంలో నేతల ఆశలు మాటేమిటి? సీఎం రేవంత్ ఆలోచన ఏంటో ఇప్పట్లో అయితే క్లారిటీ వచ్చే అవకాశం లేదంటున్నారు.

# అక్సిజన్ అందక పసికందు మృతి

అనకాపల్లి జిల్లా ఏప్రిల్ 4,

అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక మూడు రోజుల పసికందు మృతి డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుంది అంటూ తల్లిదండ్రులు ఆసుపత్రి ముందు స్థానికులు నిరసన తెలిపారు. కసింకోట మండలం గవరపేటకు చెందిన శ్రీనివాసరావు ఆమె భార్య తులసి ప్రసవం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఒకటో తేదీన అడ్మిట్ అయ్యి పెద్దాపరేషన్తో ఒక బిడ్డకు జన్మనిచ్చారు ఆ బిడ్డ పుట్టిన తర్వాత ఆరోగ్యం నిలకడగా ఉందని శుక్రవారం మధ్యాహ్నం బాబు ఫీడింగ్ సమయంలో రంగు మారడంతో డాక్టర్ను సంప్రదించగా వైద్యులు లేరని ఆరోపించారు దీంతో బాబు ఆక్సిజన్ అందక మరణించారని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు

==========================

# రాములమ్మ శాపనార్థాలు

హైదరాబాద్, ఏప్రిల 5

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు.. ఎమ్మెల్సీ విజయశాంతి.. ఉరఫ్ రాములమ్మ.. ఇటీవల మండలి సమావేశా ల్లో చివరి రోజు పెద్ద ఎత్తున మాట్లాడిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న వారికి న్యాయం చేయాలని.. లేక పోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనంగా మిగిలిపోతుందని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. 25 వేల రూపాయల పింఛను, ఉద్యోగాలు, భూములు ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై వేసిన కమిటీ కాలయాపన కమిటీగా ఉందన్నారు. ఉద్యమ కారుల తరఫున విజయశాంతి మండలిలో పలు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంపై( బీ ఆర్ ఎస్)పైనా విమర్శలు చేసినా.. అవి సునిశితంగా సున్నితంగా ఉన్నాయన్న వాదన వినిపించింది. ఇక, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీలో గుసగుస మొదలైంది. ఆమె లేవనెత్తిన అంశాలపై ఎవరూ విభేదించకపోయినా.. ఆమె తీరును మాత్రం కొందరు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా.. బీఆర్ ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలకు ఊతమిచ్చేలా ఆమె వ్యాఖ్యానించారని ఓ మంత్రి ఆఫ్ దిరికార్డుగా అన్నారు. ఇదే మాట మరికొందరు కూడా చెబుతున్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు.. విజయశాం తి ప్రకటనలకే పరిమితం అయ్యారని అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. అంతేకాదు.. ఇప్పుడు సొంత పార్టీ ప్రభుత్వం ఎన్నో అమలు చేస్తోందని.. కానీ, విజయశాంతికి అవేవీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉ ద్యమకారులకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కానీ.. విజయశాంతి ప్రత్యేక ఎజెండా పెట్టుకుని మాట్లాడారని.. ఒక వర్గాన్ని రెచ్చగొట్టే ధోరణి కనిపించిందని మెజారిటీ నాయకులు వ్యాఖ్యానించారు. . కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నప్పటికీ.. రాములమ్మ ప్రత్యేక శైలిని అవలంభిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయి నాయకుల కంటే కూడా ఆమె జాతీయ స్థాయి నాయకులతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వ పనిలోనూ ఆమె భాగస్వామ్యం తక్కువగానే ఉంది. కొన్ని కొన్నిసందర్భాల్లో అసలు లేనే లేదన్న వాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజులుగా విజయశాంతి వ్యవహారంపై పార్టీలో చర్చసాగుతోంది.

### రేసులో మహేశ్ గౌడ్, విజయశాంతి, రాజగోపాల్..

రెండు బెర్తులనే ఫిలప్ చేస్తే..ఆశావహులను ఎలా సంతృప్తి పరుస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి అమాత్య యోగం కోసం గట్టి పట్టుబడుతున్నారు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీర్ల అయిలయ్య వంటి వారు పోటీ పడుతున్నారు. విజయశాంతి పేరు కూడా రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. అయితే రెండు బెర్తుల కోసం అరడజను మంది ఆశావహులు సీరియస్‌గా ట్రై చేస్తుండటంతో ఎవరికి అవకాశం కల్పిస్తారనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది.ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులపై అటు రాములమ్మకు..ఇటు రాజన్న బోలెడు ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ ఇద్దరిది స్పెషల్ కాంబినేషన్. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి. ఈ ఇద్దరి కల, ఆశ ఒకటే. అదే క్యాబినెట్ మినిస్టర్. అయితే అమాత్య యోగం కోసం వెయిటింగ్‌లో ఉన్న వీళ్లిద్దరు..తమకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే సమయం సందర్భం దొరికినప్పుడల్లా సొంత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేస్తున్నారు.ఈ మధ్యే అటు మండలిలో రాములమ్మ, ఇటు అసెంబ్లీ రాజగోపాల్‌రెడ్డి చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేశాయన్న చర్చ నడుస్తోంది. వారి అసంతృప్తి చల్లార్చేందుకు హస్తం పార్టీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానమే హామీ ఇచ్చి ఉండటంతో ఆయనకు బెర్త్ పక్కా అంటున్నారు. ఇక లేడీ ఫైర్ బ్రాండ్‌గా..బీఆర్ఎస్‌పై బాణాలు ఎక్కు పెట్టాలంటే రాములమ్మకు మంత్రివర్గంలోకి తీసుకుంటే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట.ఇప్పటికే రెండున్నరేళ్ల పాలన పూర్తి కావొస్తోంది. ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్లే ఉన్నట్లు. ఈ అంశాన్ని దృష్టిలో క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు బెర్తుల భర్తీపై ఫోకస్ పెట్టింది. అయితే విప్‌లుగా పని చేస్తున్న వారు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఇద్దరికి ప్రమోషన్ దక్కగా..మరో ఇద్దరు కూడా అమాత్య యోగం కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య ఇద్దరు కూడా మంత్రివర్గంలో ఛాన్స్ కోసం ఆశలు పెట్టుకున్నారు.మున్నూరుకాపు సామాజిక వర్గం నుంచి ఆది శ్రీనివాస్..యాదవ సామాజిక వర్గం నుంచి బీర్ల అయిలయ్య తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని



కోరుతున్నారు. అయితే విస్తరణకే పరిమితం అయితే మాత్రం ఈ ఇద్దరి ఆశలు నెరవేరుతాయో లేదోనన్న డైలమా కంటిన్యూ అవుతోంది. క్యాబినెట్ విస్తరణతో పాటు షఫ్లింగ్ చేస్తే మాత్రం ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యకు ప్రమోషన్ దక్కే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయంటున్నారు. అదే జరిగితే ఇప్పటికే క్యాబినెట్‌లో ఉన్నవారిలో ఎవరికి ఉద్వాసన పలుకుతారన్నది మరో చర్చ. క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్‌తోనే సరిపెడుతారా? లేక ప్రక్షాళన చేస్తారా అనేది చూడాలి.

# టీఆర్ఎస్ పేరు వాడేసుకుంటారా

హైదరాబాద్, ఏప్రిల్ 5

టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్రసమితి).. ఒకప్పుడు గ్రామ గ్రామాన నినదించిన పేరు.. వినిపించిన పేరు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ఆవిర్భావం వరకు.. కూడా టీఆర్ ఎస్ తెలంగాణ పల్లె నుంచి పట్నం వరకు ప్రజల నరాల్లో జీర్ణించుకుపోయింది. పూర్తిస్థాయి పేరు పలకడం రాని వారు కూడా 'టీఆర్ఎస్' జపం చేసిన రోజులు ఇంకా గుర్తుండే ఉన్నాయి. టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల వరకు టీఆర్ ఎస్ పార్టీనే ఉంది. ఆ తర్వాత.. దానిని బీఆర్ ఎస్‌గా మార్పు చేశారు. .. ఇప్పుడు ఈ 'టీఆర్ ఎస్' పేరును వినియోగించుకునే దిశగా కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ప్రస్తుతం టీఆర్ ఎస్ ఖాళీగా ఉందని.. దానిని ఎవరూ వినియోగించుకోవడం లేదని.. దీనిని ఎవరైనా వినియోగించుకునే సౌకర్యం ఉ ందని కవిత వ్యాఖ్యానించారు. దీనిని బట్టి.. ఆమెస్థాపించ బోయే కొత్త పార్టీకి ఈ పేరు పెట్టినా ఆశ్చర్యంలేదన్న వాదన వినిపిస్తోంది వాస్తవానికి కొన్ని రోజుల కిందట.. కవిత.. తన పార్టీ పేరును తెలంగాణ 'జాగృతి'గానే పేర్కొన్నారు. ఈ పేరునే కేంద్ర ఎన్నికల సంఘంలో నమోదు చేసేందుకు ఇచ్చినట్టు ప్రచారం కూడాఉంది. కానీ, ఇంత లోనే ఆమె తనదైన శైలిలో వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి కంటే.. 'టీఆర్ఎస్' పేరు ఇప్పటికే ప్రజలకు చేరువైన నేపథ్యంలో ప్రజల నాలుకలపై ఒకప్పుడు పెద్ద ఎత్తున కదలాడిన పేరు కూడా కావడంతో ఆ పేరునే ఆమె ఓన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని నర్మగర్భంగా చెప్పుకొచ్చిన కవిత.. "పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా" అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ పేరు ఫ్రీ అయిందని అన్నారు. ఈ పేరును ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే.. తాను తీసుకుంటున్నట్టుగా ఆమె స్పష్టం చేయలేదు. ఇదిలావుంటే.. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని కవిత వెల్లడించారు. తాము ఏ బీహార్‌కు చెందిన వ్యక్తుల సలహాలను తీసుకునేది లేదన్నారు. సో.. దీనిని బట్టి కవిత పార్టీ 'టీఆర్ ఎస్' అయ్యే అవకాశం ఉందన్న చర్చకు తెరలేచింది.

# కాంగ్రెస్‌కు దూరమౌతున్న సీనియర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 5,

సీనియర్లు, సీనియర్ లీడర్ల వారసులు. వాళ్లంతా కాంగ్రెస్ పార్టీకి లాయలిస్ట్‌లు. కానీ ఒక్కక్కొరుగా హస్తం పార్టీకి గుడ్ బై చెప్తున్నారు. పార్టీని నమ్ముకుని ఉంటే నట్టేట ముంచుతున్నారని మండిపడుతూ..ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుంటున్నారు. లేటెస్ట్‌గా దివంగత నేత డీఎస్ తనయుడు సంజయ్ కూడా కాంగ్రెస్ గూటి నుంచి బయటికి వచ్చేందుకు రెడీ అయ్యారు. ఈ మధ్యే సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ జీవన్‌రెడ్డి కూడా హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎక్కడైనా ప్రతిపక్షాల నుంచి అధికార పార్టీలోకి జంపింగ్స్ ఉంటాయ్. లేటెస్ట్‌గా తెలంగాణలో డిఫరెంట్ సీన్ కనిపిస్తోంది. కాంగ్రెస్ అంటే ఆ నేతలు..ఆ నేతల పేరు ఎత్తితే కాంగ్రెస్ గుర్తుకు వచ్చే లీడర్లు..హస్తం పార్టీకి హ్యాండ్ ఇస్తున్నారు. ఇప్పటికే జగిత్యాలకు చెందిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి పార్టీని వీడారు. నాలుగు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న ఆయన పార్టీ కష్టకాలంలో అండగా నిలిచారు. అలాంటి నేత కాంగ్రెస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది.తనకు అన్యాయం జరిగిందని, గుర్తింపు ఇవ్వలేదన్న ఆవేదనతో..సొంత పార్టీ అధిష్టానం, రాష్ట్ర పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు జీవన్‌రెడ్డి. ఇప్పుడు మరో కుటుంబం కూడా కాంగ్రెస్‌తో బంధం తెచ్చుకుంది. దివంగత నేత డి. శ్రీనివాస్ తనయుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయడానికి రెడీ అయ్యారట. గత ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశిస్తే ఇవ్వలేదని..కార్పొరేషన్ పదవి ఇస్తామని మొండి చెయ్యి చూపారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీకి లాయల్‌గా ఉన్నా పదవి ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు సంజయ్.కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి రాష్ట్రంలో రథసారథిగా పని చేసిన డి.శ్రీనివాస్‌కు..రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. డీఎస్ పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. అలాంటి డీఎస్ తెలంగాణ ఏర్పడిన తర్వాత అనివార్య కారణాలతో కాంగ్రెస్‌ను వీడారు. బీఆర్ఎస్‌లోకి రాజ్యసభ సభ్యుడు అయ్యారు. ఆ తర్వాత కొంతకాలానికి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీపై మమకారంతో తిరిగి వస్తున్నానని..తాను చనిపోతే తనపై కాంగ్రెస్ జెండా కప్పాలంటూ చెప్పిన నాయకుడు డీఎస్.ఆయన కాంగ్రెస్‌లోకి వచ్చినా తన ఇద్దరు కుమారుల్లో నిజామాబాద్ ఎంపీ అరవింద్ బీజేపీలో ఉన్నారు. డీఎస్ మరో తనయుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. డీఎస్ మరణానంతరం కూడా..ఆయన పెద్ద కొడుకు సంజయ్ కాంగ్రెస్‌తోనే ఉంటూ వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళు అవుతున్నా..సంజయ్ విషయంలో పార్టీ పెద్దలు పెద్దగా పట్టించుకోవడం లేదట. పైగా ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా ఉన్న మహేష్ గౌడ్‌కు డీఎస్ కుటుంబానికి కాస్త గ్యాప్ ఉందనే ప్రచారం ఉంది. పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్ ఉన్నంత కాలం పార్టీలో కానీ, ప్రభుత్వంలో కానీ తనకు ఎలాంటి ప్రాధాన్యత దక్కదనే ఆలోచనకు వచ్చిన సంజయ్..కాంగ్రెస్ వీడుతున్నారట.కాంగ్రెస్‌తో బలమైన బంధం ఉన్న జీవన్ రెడ్డి దారిలోనే డీఎస్ కొడుకు సంజయ్ నడవాలనే ఆలోచనలో ఉన్నారట. జీవన్ రెడ్డికి, డీఎస్‌కు మధ్య మంచి స్నేహం ఉండేది. అందుకే జీవన్ రెడ్డి దారిలో సంజయ్ వెళ్లాలనే ఆలోచన చేస్తున్నారట. సంజయ్ కూడా బీఆర్ఎస్‌లో చేరే ఛాన్స్ ఉందనే చర్చ జోరుగా నడుస్తోంది. పైగా ఇద్దరు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అంతో ఇంతో పట్టున్న నేతలు కావడంతో..కాంగ్రెస్‌కు అంతో ఇంతో డ్యామేజ్ తప్పదన్న చర్చ జరుగుతోంది.మరో దివంగత నేత పీజేఆర్ మరణానంతరం తనయుడు కూడా గతంలోనే కాంగ్రెస్ పార్టీని వీడి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. తన తండ్రి పార్టీకి చేసిన సేవలను గుర్తించైనా తగిన గుర్తింపు ఇవ్వలేదన్న అసహనంతో విష్ణువర్ధన్‌రెడ్డి హస్తం పార్టీని వీడారు. ఇలా కాంగ్రెస్‌తో అవినాభావ సంబంధం ఉన్న కీలక నేతలు..లీడర్ల వారసులు పార్టీని వీడుతుండటం తెలంగాణ పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హుజురాబాద్ ఏప్రిల్ 5,

హుజూరాబాద్ లోని సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ శనివారం పరిశీలించారు.

తరువాత మీడియాతో మాట్లాడుతూ హాట్ కామెంట్స్ చేశారు.

బండి సంజయ్ మాట్లాడుతూ హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నాం. జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం సరికాదు? ప్రజలతోపాటు వన్యప్రాణులకు హాని కలిగించే నిర్ణయమిది. గత పాలకులు ప్రతిపాదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేస్తోంది. హుజూరాబాద్ ప్రజల ఆందోళనకు బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతిస్తున్నాం. తక్షణమే హుజూరాబాద్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున బీజేపీ ఉద్యమిస్తుంది

సీఎంకు చిత్తశుద్ధి ఉంటే, డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలాన్ని పరిశిలించాలి. తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేశామని సీఎం చెప్పడం పచ్చి అబద్దం. ఆరు గ్యారంటీల అమలుపైనా ముఖ్యమంత్రికి సవాల్ విసరుతున్నా. కేరళం మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటిద్దాం. తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని అన్నారు.

మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా అమలు చేయలేదని నేను నిరూపిస్తా. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని నిలదీసారు. మోదీ చేసిన అభివృద్ధి పనులతోపాటు బీహార్, ఢిల్లీ





ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన అబద్దాలకు విసిగిపోయి కాంగ్రెస్ ను ఓడించారు. కేరళకు రేవంత్ రెడ్డి వెళ్లింది కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే, రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్దాలే కేరళలో కాంగ్రెస్ ను ఓడించబోతోంది. కేరళ ప్రజలతోపాటు మీడియాకు అప్పీల్ చేస్తున్నా..ఒక్కసారి తెలంగాణకు రండి. 6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయండని అన్నారు.

==============================

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించిన దళిత సంఘాలు

### -దళిత రత్న కల్లూరి సంజీవ్ - మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు

మెదక్, ఏప్రిల్ 04 (భారత శక్తి న్యూస్): మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో దళిత సంఘాలు ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రావ్ 119వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరి సంజీవ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు ఊరట్ల శివ మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం లో భాగంగా నేడు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం దళిత రత్న కల్లూరి సంజీవ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ పోరాటాన్ని త్యాగాన్ని కొనియాడుతూ భారతదేశ స్వతంత్ర సమరయోధుడిగా దళిత సామాజిక ఉద్యమ నాయకుడిగా అలుపెరుగని పోరాటం చేసిన ప్రజా ఉద్యమ నాయకుడిగా, అతి చిన్న వయసులోనే అనేక పదవులను స్వీకరించి దేశ పరిపాలనలో అత్యంత సమర్థనిక పరిపాలన కొనసాగించిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. అతి చిన్న వయసులోనే బేబీ మినిస్టర్ గా పేరును సాధించిన దళిత ఉద్యమ ప్రజా నాయకుడని వారి సేవలను ఈ సందర్భంగా అభివర్ణించడం జరిగింది, అనంతరం ఏప్రిల్ 14న మహనీయులు



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సర్పంచ్ ఎల్లం కుమార్, కుందేల శేఖర్, శ్రీనివాస్, కుబుద్దీన్, నవ తెలంగాణ విలేఖరి తోడేలు మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్, దళిత నాయకులు హరీష్, ప్రమోద్, మాజీ ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుక

### -మహనీయుల ఆశయ సాధనకు కంకణ బదులు కావాలి

### -తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్

పఠాన్ చెరువు, ఏప్రిల్ 05 (భారత శక్తి న్యూస్):

సంగారెడ్డి జిల్లా ?పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగజీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం విగ్రహాలకు దండలు వేయడం మాత్రమే కాకుండా, మహనీయుల ఆశయాలను యువతకు చేరువ చేయాలని కోరారు. ముఖ్యంగా



విద్యా,వైద్య రంగాలు పేదలకు ఉచితంగా అందుబాటులో ఉన్నప్పుడే మరో అంబేద్కర్,మరో జగజీవన్ రామ్ ఈ సమాజంలో ఉద్భవిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రారం శంకర్ అడ్వకేట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రకాలైన జీవనోపాధులకు 53.00 లక్షలు మంజూరు

వై ఎస్ ఆర్ కడప,ఏప్రిల్ 05(భారత శక్తి ):

బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ హాల్ నందు డిఆర్ డిఏ మరియు యస్. సి కార్పోరేషన్ ద్వారా 53మంది సభ్యులకు ఉన్నతి ద్వారా 21.20లక్షలు యస్ సి కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ 26.50లక్షలు, లబ్ధిదారులు వాటా 5.30లక్షలు మొత్తం 53.00లక్షలు వివిధ రకాలైన జీవనోపాధులకు మంజూరు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి రాజ్య లక్ష్మీ,లబ్ధిదారులు పాల్గొన్నారు..



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి: డిప్యూటీ సీఎం

ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఏప్రిల్ 05: బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.



??దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. ?సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, ?దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు.

?ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంబెద్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

భారత శక్తి (జగిత్యాల జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 5 :



ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మరియు మార్కెట్ కమిటీ కార్యాలయం నందు 119వ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడిగా మరియు భారత ఉప ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను నాయకులు, అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, మాజీ దేవాలయ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు , మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# సంకటహర చతుర్థి సందర్భంగా హే రంభ గణపతికి ప్రత్యేక పూజలు



భారత శక్తి( జగిత్యాల జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 5 :

సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆదివారం రోజున శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయమునకు అనుభంద దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో గల హే రంభ గణపతికి గణపతి ఉపనిషత్ లతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించినారు. తదుపరి భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమం లో దేవస్థానం వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ అర్చకులు విశ్వనాథ శర్మ , నంబి అరుణ్ కుమార్ , ద్యావళ్ల సాయికుమార్ , స్థానిక వేదపండితులు మదు రాంశర్మ అదిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: తహసిల్దార్ అమిన్ సింగ్




సూర్యాపేట(భారతశక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 5:

ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల తహసిల్దార్ అమిన్ సింగ్ అన్నారు. మండల కేంద్రం లో మేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేడి నరసమ్మ జ్ఞాపకార్థం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి దహార్తిని తీర్చేందుకు తన తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ, ఎంపీడీవో హసీం, ఎస్సై శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత భూపతి రాములు, ఏపీవో రాము జంగం జానయ్య,మేడి ముత్తయ్య,మేడి లింగయ్య, మేడి నాగయ్య, పద్మ, సునీత,అలివేల, ములకలపల్లి వెంకన్న, బచ్చలకూరి నవీన్, రమేష్,మొలకలపల్లి విష్ణు, చరణ్ తదితరులు ఉన్నారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన జనగామ శాసనసభ్యులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

గజ్వేల్, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 5: కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే అది ప్రభుత్వ ఆస్తి దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమే అని డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని తెలిపారు.

మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

పోలీసులు దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి . ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయం అని ఒక ప్రకటనలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఖండించారు.



# మహాత్మా జ్యోతి రావు పూలే పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ



రేగొండ, ఏప్రిల్ 5 (భారత శక్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గణపురం మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు? ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి, ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర,డీఈఓ రాజేందర్, ఎస్ ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి: మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్

రేగొండ, ఏప్రిల్ 5(భారత శక్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని అన్ని బూత్ లలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6 న ఘనంగా జరుపు కోవాలని మండల బిజెపి అధ్యక్షుడు బండి శ్రీనివాస్ కోరారు. అదేవిధంగా ప్రతి బీజేపీ కార్యకర్త ఇంటిపైన భారతీయ జనతా పార్టీ జెండాను విధిగా కట్టాలని ఈ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నేడు రేగొండ మండల కేంద్రంలో ఉదయం 9:00 గంటలకు భారత్ పెట్రోల్ బంక్ దగ్గర జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, బూతు అధ్యక్షులు అందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# లోక రక్షకుడు యేసుక్రీస్తు దీవెనలతో ప్రజలందరూ వర్ధిల్లాలి: కౌన్సిలర్- బండారు మంగమ్మ వెంకన్న

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 5:

లోక రక్షకుడు యేసుక్రీస్తు ప్రభువు దీవెనలతో ప్రజలందరూ వర్ధిల్లాలని సూర్యాపేట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న కోరుకున్నారు. ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా 9వ వార్డులో ఉన్న పలు చర్చిలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమకు ప్రతిరూపం క్షమాపణకు నిదర్శనం యేసు క్రీస్తు ప్రభువు అని తెలిపారు. ఈ సందర్భంగా దైవ సేవకులు ఆయనకు ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు ఇచ్చారు. వార్డులో ఉన్న క్రైస్తవుల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు ఈదుల జానయ్య తదితరులు పాల్గొన్నారు.



# డా. బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయి : జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 5:

డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ సేవలు చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు అన్నారు. ఆదివారం డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండు వద్ద ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాలకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా బస్టాండ్ కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి సభా వేదికపై ఏర్పాటుచేసిన ఫోటోకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి మున్సిపల్ చైర్మన్, అడిషనల్ ఎస్పీ తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాబు జగ్జీవన్ రామ్ విద్య అభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, వివక్షత నుండి పోరాట ప్రతిమ మొదలు పెట్టారని, మదన మోహన మాలవ్య బెనారస్ యూనివర్సిటీలో ఇంటర్మీడియట్, బెంగాల్లో డిగ్రీ చదివారని మొదట స్వాతంత్ర ఉద్యమం బెంగాల్ నుండి ప్రారంభమైనదని, బాబు జగ్జీవన్ రామ్ బెంగాల్ లో చదువుకోవడం వలన అక్కడి ఉద్యమాలలో దళితులను, అన్నగారిన ఆట్టడుగు వర్గాల వారిని ఏకం చేసి అనేక ఉద్యమాలలో పాల్గొని వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేశారని, 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో అనేక కీలకమైన పదవులు కార్మిక, వ్యవసాయ, రైల్వే, రక్షణ శాఖలు అనుభవించి ఆ పదవులకు వన్నె తీసుకొచ్చారని

కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేశారని, ఇండోపాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ అట్టి యుద్ధాన్ని పటిష్టంగా ఎదుర్కొన్నారని, సమాజంలో అట్టడుగు బలహీన వర్గాల వ్యత్యాసం ఉండకూడదని,సమ సమాజ స్థాపన జరగాలని, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల వారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపారని వారి యొక్క ఆశయాలను, స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అయన అన్నారు.మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొదటిసారి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తి అని, సుదీర్ఘకాలం బడుగు, బలహీన, అణగారిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని, దళితుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేశారని, సుదీర్ఘకాలం మంత్రి పదవిలో పనిచేసి కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని అన్నారు.అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహనీయులని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని 50 సంవత్సరాలు ప్రజాజీవితంలో ఉండి స్వప్రయోజనాల కోసం పదవులు అనుభవించలేదని, దేశానికి సేవ చేసిన గొప్ప మహనీయుడని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గం నుండి పదవులు మొదలుకొని తన జీవిత చర్మాంకం వరకు కూడ దేశానికి సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వినారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మున్సిపల్ కమిషనర్ హనుమంత్



రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉద్దీన్, తాసిల్దార్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ నాయకులు బొల్లెద్దు వీరయ్య, చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ములకలపల్లి రాములు, నెమ్మది బిక్షం, నెమ్మది వెంకటేశ్వర్లు, చల్లమాల నరసింహారావు, డాక్టర్ రామ్మూర్తి,టిఎన్జీవోస్ జిల్లా ప్రెసిడెంట్ జానీ మియా, సెక్రటరీ దున్న శ్యామ్, గోపి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వివిధ సంఘాల నాయకులు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

భారత శక్తి ,(జగిత్యాల జిల్లా ప్రతినిధి )ఏప్రిల్ 5 :

ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సుమారు



2,00,00/- లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో లబ్ధిదారులైన వావిలాల రమ, వంశీ, కొమురక్క, శ్రీలతలకు తిమ్మాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05(భారత శక్తి): ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు. కౌన్సిలర్లు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు. ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మెన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సిందే.



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఏప్రిల్5:: దక్షిణ మధ్య రైల్వేలో అత్యంత కీలకమైన జంక్షన్గా ఉన్న కాజీపేటను వెంటనే రైల్వే డివిజన్గా ప్రకటించాలని సామాజిక కార్యకర్త శ్రీకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న కాజీపేట డివిజన్ అంశంపై కేంద్రం తాత్సారం చేయడం సరికాదని విమర్శించారు.రెండు దశాబ్దాల పోరాటం కాజీపేట రైల్వే డివిజన్ అనేది కేవలం ఒక ప్రాంతీయ అభ్యర్థన మాత్రమే కాదని, ఇది 20 ఏళ్ల సుదీర్ఘ పోరాటమని శ్రీకర్ గుర్తు చేశారు. నిరంతర పోరాటాలు: గత రెండు దశాబ్దాలుగా ఎందరో మేధావులు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థులు,స్థానిక ప్రజలు రిలే నిరాహార దీక్షలు, ధర్నాలు నిర్వహించినా పాలకుల నుంచి హామీలు తప్ప ఆచరణ నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టం హామీ: రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను నెరవేర్చడంలో భాగంగా కాజీపేటకు డివిజన్ హోదా కల్పించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.కాజీపేట డివిజన్ ఆవశ్యకత కాజీపేటకు డివిజన్ హోదా ఎందుకు ఇవ్వాలో శ్రీకర్ ఈ క్రింది అంశాలను వివరించారు:

భౌగోళిక ప్రాధాన్యత: ఉత్తర, దక్షిణ భారతాన్ని కలిపే అతిపెద్ద రైల్వే జంక్షన్లలో కాజీపేట ఒకటి. ప్రతిరోజూ వందలాది రైళ్లు ఇక్కడి నుంచే ప్రయాణిస్తాయి. ఆదాయ వనరులు: దక్షిణ మధ్య రైల్వేకు అత్యధిక ఆదాయం సమకూర్చే కేంద్రాల్లో కాజీపేట ముందు వరుసలో ఉంది. పరిపాలన సౌలభ్యం: ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న పనిభారాన్ని తగ్గించాలంటే కాజీపేటను విడదీసి ప్రత్యేక డివిజన్ చేయడం అనివార్యం.

స్థానిక అభివృద్ధి: డివిజన్ ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతంలో రైల్వే మౌలిక సదుపాయాలు మెరుగుపడటమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.శ్రీకర్ హెచ్చరిక"ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, కాజీపేట ప్రజల మనోభావాలను గౌరవించాలి. ఇప్పటికే వేగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులు ప్రారంభమైనప్పటికీ, పూర్తిస్థాయి డివిజన్ హోదా వస్తేనే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుంది," అని శ్రీకర్ స్పష్టం చేశారు. డివిజన్ ప్రకటించని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## డా.బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా నివాళులర్పించిన డా.కూన వేణుగోపాలకృష్ణ

సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 05 (భారత శక్తి న్యూస్):

డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని విగ్రహానికి రాష్ట్ర యువజన సంఘాల సమితి అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ,పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రాం దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించిన గొప్ప నాయకుడని కొనియాడారు. సామాజిక సమానత్వం, విద్యా అభివృద్ధి వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత బహుజన వర్గాలకు స్ఫూర్తిగా అనేక సంస్కరణలు తీసుకురావడం కోసం అతి చిన్న వయసులోనే అనేక పదవులను సాధించి సామాజిక ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఆనాటి ప్రభుత్వంలో అతి చిన్న వయసులోనే బేబీ మినిస్టర్ గా పేరు ఉంది సమాజ హితం కోసం సామాజిక పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆ మహనీయుని జీవిత చరిత్రను, విజయాలను కష్టాలను వారి స్ఫూర్తిని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు బహుజన ఉద్యమ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్

### -సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

### -ప్రజా శ్రేయస్సు నా ప్రధాన లక్ష్యం... నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరువు, ఏప్రిల్ 05 (భారత శక్తి న్యూస్):

రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపిం చారు.గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి, ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని నీలం మధు కి వివరించారు.వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు ప్రభుత్వ నిధుల కోసం, అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా, తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజుల నుండి జేసీబీ యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు.తమ కష్టాన్ని గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు ఉదారతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపుడెక్క నుండి విముక్తి పొందుతుండటంతో, మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని, తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం, అర్జున, సాయిలు,మత్స్యకారులు, పటాన్చెరు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా మేరు సంఘం నూతన కార్యవర్గన్ని అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా. యం.సంజయ్ కుమార్.

జగిత్యాల, (భారత శక్తి ) ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని జగిత్యాల శాసనసభ్యులు డా. యం. సంజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జిల్లా లో మేరు కుల వృత్తుల వారు బట్టలు కుట్టి జీవనం కొనసాగిస్తున్నారని, వారికీ ఉన్న సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, వారి కోసం సొసైటీ లు కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నదని,కుల వృత్తుల వారికీ తాను ఎప్పుడు అండగా ఉంటానని, నూతన కార్యవర్గానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్బంగా నూతనశీగా ఎన్నుకున్న అధ్యక్షులు గట్ల ప్రతాప్ నీ జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, బండ శంకర్, ఆడువాల లక్ష్మణ్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.జిల్లా మేరు సంఘం అధ్యక్షులు గట్ల ప్రతాప్, ప్రధాన కార్యదర్శి కొట్టూరి రమేష్, కోశాధికారి కొక్క గణేష్, ఉపాధ్యక్షులు కొత్తకొండ రాజు, సహాయ కార్యదర్శి రాపర్తి సతీష్,ప్రచార కార్యదర్శి రామగిరి కార్తీక్, కార్యవర్గం సభ్యులు సింగు సురేష్, రాపర్తి వెంకటేష్. కులసభ్యులు వోదెల గంగాధర్, వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## 10న విడుదలవనున్న డెకాయిట్

### ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




**టాకీస్:** అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటు న్నారు. ఇందులో భాగంగా ఓ ఇంట ర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నా రు. ముఖ్యంగా తన సినిమా లను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.




# రష్మిక ఖాతాలో మరో అరుదైన ఘనత..

## అంతర్జాతీయ వేదికపై మెరవనున్న తెలుగింటి కోడలు..

**టాకీస్:** నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేని ఓ సాధారణ అమ్మాయి ఇప్పుడు పాన్ ఇండియా అగ్ర కథానాయికగా బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో దూసుకుపోతుంది. తెలుగు, తమిళం, హిందీ భాషలలో వరుస సినిమాలతో అలరిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఖాతాలో ఓ అరుదైన ఘనత వచ్చి చేరింది. పాన్ ఇండియా అగ్ర కథానాయికగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది రష్మిక మందన్నా. అభిమానులు ముద్దుగా నేషనల్ క్రష్ అంటూ పిలుచుకునే ఈ అమ్మడు ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. చాలా కాలంగా విజయ్ దేవరకొండతో ప్రేమలో ఉన్న రష్మిక.. ఈ ఏడాది ఇరు కుటుంబ సమక్షంలో పెళ్లి చేసుకుంది. ఇప్పుడు రష్మిక తెలుగింటి కోడలు. మరోవైపు ఇటీవలే ఉత్తమ నటిగా గద్దర్ ఫిల్మ్ అవార్డు అందుకుంది రష్మిక. తాజాగా మరో అంతర్జాతీయ ఘనత సొంతం చేసుకున్నారు. జపాన్ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకమైన క్రంచీరోల్ యానిమే అవార్డుల వేడుకలో వరుసగా రెండోసారి ప్రెజంటర్ గా వ్యవహరించే అరుదైన అవకాశం దక్కించుకుంది. గతంలో 2024లో ఈ వేదికపై మెరిసింది రష్మిక. ఇప్పుడు మరోసారి సందడి చేయనుంది. రెండుసార్లు ఈ గౌరవం పొందిన తొలి భారతీయ సినీ సెలబ్రెటీగా రికార్డు క్రియేట్ చేసింది రష్మిక. యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్ లలో ప్రతిభ కనబరిచిన వారికి ఇచ్చే ఈ పురస్కారాల 10వ ఎడిషన్ వేడుక మే 23న టోక్యోలో ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో కలిసి ఆమె విజేతలకు అవార్డులను అందజేయనున్నారు. పుష్ప సినిమాలోని శ్రీవల్లి పాత్రతో రష్మికకు జపాన్ లో భారీ క్రేజ్ ఏర్పడింది. ఇంటర్నేషన ల్ లెవల్లో రష్మికకు భారీగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్న సంగ తి తెలిసిందే. ఇటీవలే యానిమల్, పుష్ప 2, కుబేర, గర్ల్ ఫ్రెండ్, థామా వంటి చిత్రాలతో వరుస హిట్స్ అందుకున్న ఆమె.. ప్రస్తుతం మైసా, రణబాలి చిత్రాల్లో నటిస్తున్నారు. రణబాలి చిత్రంలో మరోసారి విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలు సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో సారి వీరిద్దరి కాంబో రిపీట్ కాబో తుండడంతో రణబాలి చిత్రంపై మరింత ఆసక్తి నెలకొం ది. మైసా, రణబాలి సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

### క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు




**టాకీస్:** 'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## అల్లరి నరేశ్ 'కనక దుర్గ' గ్రాండ్ లాంచ్..

**టాకీస్:** టాలీవుడ్ అల్లరోడు అల్లరి నరేశ్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం కనక దుర్గ ఘనంగా ప్రారంభమైంది. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు మెగాస్టార్ కుటుంబం తరఫున సురేఖ ముఖ్య అతిథిగా హాజరై కెమెరా స్విచ్ ఆన్ చేసి చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆమె సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం చిత్ర యూనిట్‌కు మంచి శుభారంభంగా మారింది. ఈ వేడుకలో సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా దిల్ రాజు కుటుంబ సభ్యులు ఆయన భార్య తేజస్విని, కుమార్తె హన్షిత రెడ్డి, అలాగే స్వప్న దత్, అల్లరి నరేశ్ భార్య విరూప తదితరులు ఒకే వేదికపై కనిపించడం ఆకర్షణగా నిలిచింది.







'కనక దుర్గ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం కథ పరంగా బలమైన కంటెంట్‌తో రూపొందుతున్నట్లు సమాచారం. అల్లరి నరేశ్ తన కెరీర్‌లో మరోసారి కొత్త కోణాన్ని చూపించబోతున్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కామెడీకి ప్రసిద్ధి చెందిన ఆయన, ఇటీవలి కాలంలో విభిన్న పాత్రలను ఎంచుకుంటూ నటుడిగా తన పరిధిని విస్తరించుకుంటున్నారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ గ్రాండ్ లాంచ్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. చిత్ర యూనిట్ త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. కథ, నటీనటులు, టెక్నికల్ టీమ్‌పై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. మొత్తానికి, కనక దుర్గ చిత్రం ప్రారంభ దశ నుంచే మంచి బజ్ సృష్టించడంతో, అల్లరి నరేశ్ అభిమానులు ఈ సినిమాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.గత కొంత కాలంగా అల్లరి నరేష్‌కి సరైన హిట్స్ పడడం లేదు. ఈ క్రమంలో ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

### ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

**టాకీస్:** ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీడియోల్ నటిస్తున్నారు.



# బల్దియాలో 'రాంకీ' దోపిడీ.. పారిశుద్ధ్యం పేరుతో ప్రజాధనం స్వాహా!

* 15 ఏళ్లుగా ప్రైవేటు సంస్థల గుత్తాధిపత్యం.. చూసీచూడనట్లు వదిలేస్తున్న అధికారులు!
* జీహెచ్ఎంసీలో అవుట్‌సోర్సింగ్ 'గోల్‌మాల్'!
* సొంత సిబ్బంది ఉన్నా ప్రైవేటు సంస్థలకే పెద్దపీట..
* డూప్లికేషన్ పనులతో ఖజానాకు భారీ గండి?
* మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యేక అధికారి జయేష్ రంజన్, మున్సిపల్ శాఖ మంత్రి సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలి..

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC)లో పారిశుద్ధ్యం పేరుతో 'రాంకీ' వంటి ప్రైవేటు సంస్థల దోపిడీ పర్వం కొనసాగుతోంది. గత 15 ఏళ్లుగా సాగుతున్న ఈ అద్దె కాపురంలో, సొంత ఇంటిని (GHMC సిబ్బందిని) అధికారులు గాలికొదిలేశారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ధారపోస్తూ, మళ్ళీ అదే పనికి శానిటరీ జవాన్లు, కామటీలను క్షేత్రస్థాయిలో నియమించడం అధికారుల 'రెట్టింపు' తెలివితేటలకు నిదర్శనం. సొంత సిబ్బందికి వాహనాలు ఇవ్వని ఉదారత, ప్రైవేటు సంస్థల అద్దె వాహనాలకు మాత్రం బిల్లులు చెల్లించడంలో కనిపిస్తోంది. పని మున్సిపల్ కార్మికుడిది.. బిల్లు మాత్రం రాంకీది అన్నట్లుగా సాగుతున్న ఈ 'శానిటరీ' దందాలో, అసలైన మురికి ఎక్కడ ఉందో అధికారులకే ఎరుక.**





హైదరాబాద్ , ఏప్రిల్ 5 (భారతశక్తి) : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) లో శానిటేషన్ విభాగం తీరు తెన్నులపై ఇప్పుడు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి ప్రైవేటు ఏజెన్సీలకు పనులు అప్పగిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఫలితాలు ఆశించిన రీతిలో ఉండటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా 'రామ్కీ', 'ఇక్సోరా' వంటి ప్రైవేటు సంస్థల గుత్తాధిపత్యం పెరిగిపోవడంపై భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (BMS) గళమెత్తింది.

* **అనవసర 'అవుట్‌సోర్సింగ్'.. పెరిగిన ఆర్థిక భారం!**

గత 15 ఏళ్లుగా శానిటేషన్ పనులను ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెడుతున్నా, వ్యవస్థలో ఎటువంటి మార్పు రాకపోగా అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని యూనియన్ నేతలు విమర్శిస్తున్నారు. ప్రధాన రహదారుల నిర్వహణను ఇక్సోరా కంపెనీకి, కాలనీల స్థాయి పారిశుద్ధ్యాన్ని రామ్కీ సంస్థకు అప్పగించిన ప్రభుత్వం, మరి జి.హెచ్.ఎం.సికి చెందిన సొంత శానిటరీ జవాన్లు, కామటీలను క్షేత్రస్థాయిలో ఎందుకు వినియోగిస్తోందని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకే పనికి అటు ప్రైవేటు సంస్థలకు బిల్లులు చెల్లిస్తూ, ఇటు ప్రభుత్వ సిబ్బందిని వాడటం వల్ల 'డూప్లికేషన్' జరిగి ఖజానాపై మోయలేని భారం పడుతోంది.

* **క్లియర్ లేని 'కోఆర్డినేషన్'.. అధికారుల హస్తం?**


ప్రైవేటు ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించడంలో కొందరు అధికారులు విఫలమవుతున్నారని, వారి మధ్య అనధికారిక ఒప్పందాలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్వహించాల్సిన విధులను కూడా ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయడమేంటని సిబ్బంది మండిపడుతున్నారు. శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా (SFA) ప్రైవేటు వ్యక్తులను నియమించడం వల్ల జవాబుదారీతనం లోపిస్తోందని విమర్శలు ఉన్నాయి.




**ముఖ్య డిమాండ్లు ఇవే:**

పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. కృష్ణ ఈ క్రింది అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు:

* ఒప్పందాల సమీక్ష: రామ్కీ, ఇక్సోరా వంటి సంస్థలతో ఉన్న అగ్రిమెంట్లను తక్షణమే సమీక్షించి, అనవసరమైన వాటిని రద్దు చేయాలి.
* సొంత సిబ్బంది వినియోగం: శానిటరీ జవాన్లు, కామటీలకు తగిన విధులను కేటాయించి, ప్రైవేటు ఏజెన్సీల జోక్యం తగ్గించాలి.
* వనరుల కల్పన: ఇన్‌హౌస్ స్టాఫ్ కు అవసరమైన వాహనాలు (Guzzars), ఇతర పరికరాలను సమకూర్చడం ద్వారా సామర్థ్యాన్ని పెంచాలి.
* పర్యవేక్షణ: ప్రైవేటు SFAల బదులు ప్రభుత్వ శానిటరీ జవాన్ల పర్యవేక్షణలోనే పనులు జరగాలి.
* సొంతంగా భారీ యంత్రాంగం, సిబ్బంది ఉన్నప్పటికీ ప్రైవేటు సంస్థలపై ఈ మితిమీరిన ఆధారపడటం వెనుక అంతర్యం ఏమిటో విచారణ జరిపించాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు. మరి ఈ వ్యవహారంపై స్పెషల్ ఆఫీసర్ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.



## బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్లో పాల్గొన్న యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్

పటాన్‌చెరు ఏప్రిల్ 5 (భారత శక్తి) : భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పటాన్‌చెరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగజీవన్ రామ్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం విగ్రహాలకు దండలు వేయడం మాత్రమే కాకుండా, మహనీయుల ఆశయాలను యువతకు చేరువ చేయాలని కోరారు. ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలు పేదలకు ఉచితంగా అందుబాటులో ఉన్నప్పుడే మరో అంబేద్కర్, మరో జగజీవన్ రామ్ ఈ సమాజంలో ఉద్భవిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రుద్రారం శంకర్ అడ్వకేట్ విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ముద్దులచి రెడ్డి ఘన నివాళి

వనస్థలిపురం: ఏప్రిల్ 5 (భారతశక్తి) : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్ చౌక్ వద్ద మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ప్రతినిధులు జగన్మోహన్, యంజాల బిక్షపతి, పారంద యాదయ్య, కొంగర మహేష్, నరేష్, జంగయ్య, బాబు, కృష్ణ పాల్గొన్నారు. అలాగే వివిధ విభాగాల ప్రతినిధులు మహేష్ గౌడ్, సురేష్ కుమార్, మహేందర్ రెడ్డి,



విజయ్ కుమార్, మురళి, కిషోర్, దుర్గాప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేం

* **మల్కాజిగిరి పోలీస్ ఆఫీసులో జయంతి వేడుకలు**
* **నివాళులర్పించిన అడిషనల్ డీసీపీ శివకుమార్**

మల్కాజిగిరి, ఏప్రిల్ 5( భారత శక్తి): భారత మాజీ ఉప ప్రధాని, దళిత బాంధవుడు బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శివకుమార్ అన్నారు. ఆదివారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని మల్కాజిగిరిలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..



దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా, కేంద్ర మంత్రిగా ఆయన తెచ్చిన సంస్కరణలు దేశ గమనాన్ని మార్చాయని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్యం.. సమాజ సౌభాగ్యం!

* **విద్యార్థినుల చెంతకు 'రుతు' శుభ్రత.. ప్రపంచ పర్యావరణ సంస్థ వినూత్న ముందడుగు**
* **'శ్రీ సార్వి' సహకారంతో ఉచితంగా శానిటరీ ప్యాడ్ల పంపిణీ**
* **భద్రాచలంలో అవగాహన సదస్సు.. ముఖ్యఅతిథిగా ఎంఈఓ టి.రమ**




భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 5 (భారత శక్తి): నేటి బాలికలే రేపటి పౌరులు.. వారి ఆరోగ్యం బాగున్నప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. కానీ, నేటికీ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నెలసరి ఆరోగ్యం పట్ల అవగాహన లేక ఎందరో విద్యార్థినులు అనారోగ్య బారిన పడుతున్నారు. ఈ అపోహలను వీడి, 'రుతు' శుభ్రతను సామాజిక బాధ్యతగా స్వీకరించాలని భద్రాచలం మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) టి.రమ పిలుపునిచ్చారు. శనివారం భద్రాచలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో, శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో 'బాలికల ఆరోగ్యం సామాజిక బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.

* **అందని సుప్రీం ఆదేశాలు.. అపోహల్లోనే ఆరోగ్యం**

ఈ సందర్భంగా ఎంఈఓ రమ మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలల్లో టీనేజ్ విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్లు పంపిణీ చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన అవగాహన లేక గిరిజన ప్రాంతాల్లోని ఆడబిడ్డలు శారీరక, మానసిక సమస్యలు కొనితెచ్చుకుంటున్నారని, ఇలాంటి తరుణంలో ప్రపంచ పర్యావరణ సంస్థ వేలాది మందికి ఉచితంగా ప్యాడ్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

* **సేవే లక్ష్యంగా 'పర్యావరణ సంస్థ' ప్రస్థానం**

గత 14 ఏళ్లుగా బడిని, గుడిని కేంద్రంగా చేసుకుని పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి సిహెచ్ కళాసాగర్ తెలిపారు. దాదాపు 10,000 మంది ఉపాధ్యాయులకు పర్యావరణంపై శిక్షణ ఇచ్చారు. తాజాగా సుమారు 20,000 మంది విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

* **ఆత్మగౌరవంతో కూడిన ఆరోగ్యమే లక్ష్యం**

శ్రీ సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లోని మహిళలకు బయోడీగ్రేడబుల్ శానిటరీ నాప్కిన్స్‌పై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఒక మహిళగా తాను ఎదుర్కొన్న ఇబ్బందులు ఏ ఇతర ఆడబిడ్డ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ఈ సేవాపథంలోకి అడుగుపెట్టినట్లు వివరించారు. మరోవక్త, సీనియర్ జర్నలిస్ట్ శిల్పిక మాట్లాడుతూ.. కాలుష్యం, అపరిశుభ్రత వల్ల మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారని, నిమిషానికి ఒక మహిళ క్యాన్సర్ బారిన పడటం ఆందోళనకరమని పేర్కొన్నారు.

* **పాలకులకు విజ్ఞప్తి..**

ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భద్ర మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్య, ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తారని, మన దగ్గర కూడా ప్రతి విద్యాసంస్థలో నాణ్యమైన శానిటరీ నాప్కిన్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్వేతా నాయుడు, నిఖిల్ సాయి కోనేటి, సాగర్, క్రాంతి నాయుడు, ఉపేందర్ యాదవ్, బరిగల భూపేష్, శ్యామ్ నాయుడు, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. భద్రాచలం, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి ప్రాంతాల్లోని విద్యార్థినులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించి ప్యాడ్లను పంపిణీ చేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

* **బాలాపూర్, బడంగ్‌పేట్‌లో ఘనంగా జయంతి వేడుకలు**
* **నివాళులర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి,**

బడంగ్‌పేట్ ,ఏప్రిల్ 5 (భారతశక్తి) : భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్, బడంగ్‌పేట్ డివిజన్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





**సామాజిక న్యాయానికి నిదర్శనం**

అనంతరం పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**ఈ వేడుకల్లో పాల్గొన్న ముఖ్య నేతలు**


పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు:

* మాజీ కార్పొరేటర్లు: వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి.
* నాయకులు: రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, బొల్లపల్లి కుమార్, మేకల సంజీవ, సూర్ణగంటి విజయ్.
* సంఘాలు: బీజేఆర్ యూత్ బాలాపూర్ సభ్యులు, స్థానిక నాయకులు.

# జీహెచ్ఎంసీ కార్మికుల గోస.. పైసలు కట్ అవుతున్నా ఖాతాల్లో సున్నా!

హైదరాబాద్, ఏప్రిల్ 5 (భారత శక్తి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో పనిచేస్తున్న క్లాస్IV కార్మికుల పరిస్థితి 'అడకత్తెరలో పోకచెక్క'లా మారింది. ఒకవైపు ఏళ్ల తరబడి చేస్తున్న చాకిరికి గుర్తింపు లేక, మరోవైపు జీతం నుంచి కట్ అవుతున్న పైసలు ఎటు పోతున్నాయో తెలియక కార్మికులు లబోదిబోమంటున్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ మంగళవారం స్పెషల్ ఆఫీసర్‌కు వినతి పత్రాలు అందజేసింది.




**కట్ చేస్తున్నరు.. కానీ జమ చేస్తలేరు!**

2004 తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ప్రతి నెలా వారి జీతాల నుంచి సీపీఎస్ (CPS/NPS) వాటా కింద రికవరీ చేస్తున్న అధికారులు, ఆ మొత్తాన్ని వారి పీఆర్ఏఎన్ (PRAN) ఖాతాల్లో జమ చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "ఏళ్లుగా మా జీతం నుంచి పైసలు కట్ అవుతున్నాయి.. కానీ అకౌంట్ చూస్తే మాత్రం నిల్ చూపిస్తోంది" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు జరిగిన మినహాయింపుల లెక్క తేల్చాలని, వెంటనే స్టేట్‌మెంట్లు ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

* **యూనిఫాం ఇవ్వరు.. కుట్టు కూలీ పెంచరు**

మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం విషయంలోనూ నిర్లక్ష్యం వీడటం లేదు. టీజీఎస్‌సీఓ (TGSCO) నుంచి బట్టలు కొనుగోలు చేసి పంపిణీ చేయాలని, పెంచిన కుట్టు ఛార్జీలను చెల్లించాలని 2025లోనే సర్క్యులర్లు జారీ అయినా.. క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. 202324 నుంచి 202526 వరకు మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని యూనియన్ నేతలు విన్నవించారు.

* **రిటైర్మెంట్ దగ్గర పడుతున్నా.. రాని పదోన్నతి**

దశాబ్దాలుగా నగరానికి సేవ చేస్తున్న మాలీలు, మాలన్లు, శానిటరీ జవాన్ల పదోన్నతుల ఫైలు దుమ్ము పడుతోంది. పదవీ విరమణకు దగ్గరగా ఉన్న సీనియర్లకు 'హెడ్ మాలీ', 'హెడ్ జవాన్'లుగా ప్రమోషన్ ఇచ్చి గౌరవించాలని కార్మికులు కోరుతున్నారు. అర్హత ఉన్నవారికి శిక్షణ ఇచ్చి శానిటరీ సూపర్వైజర్లుగా నియమించడంలో తాత్సారం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు.

**తక్షణమే స్పందించాలి:**

కార్మికుల కష్టార్జితమైన సీపీఎస్ నిధులను తక్షణమే క్రమబద్ధీకరించాలని, నిలిచిపోయిన ప్రమోషన్లు, యూనిఫాం నిధులను విడుదల చేయాలని యూనియన్ జనరల్ సెక్రటరీ టి. కృష్ణ డిమాండ్ చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.



## రెండు రూపాయలకే
# స్వచ్ఛమైన మినరల్ వాటర్

పటాన్‌చెరు ఏప్రిల్ 5 (భారత శక్తి) : పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ, మల్లికార్జున కాలనీ, విరన్న వెంచర్‌లో 11వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి సుల్తానుపురం ఈశ్వరమ్మ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రూ.2/కి స్వచ్ఛమైన మినరల్ వాటర్ సరఫరా చేసే యంత్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కోఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రూ.2/కి స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

# బాబు జగ్జీవన్ రావ్ చిరస్మరణీయుడు

: **చిలుక ఉపేందర్ రెడ్డి**

ఎల్బీనగర్, ఏప్రిల్ 05 (భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్, శ్రీ రామకృష్ణ పురం డివిజన్ పరిధిలోని బిజెఆర్ భవన్ లో గడ్డిఅన్నారం ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావ్, ఉమ్మడి ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుడు, సమసమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప సమతావాది మాజీ ఉప ప్రధాని డా!!బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా ఆ మహనీయుడి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయస్సులోనే ఇరవై ఏడు ఏళ్ళకే బీహార్ శాసన సభ సభ్యుడిగా ఎన్నికై ఎంతో గొప్ప రికార్డు సృష్టించారని, పోరాట యోధుడు, ధీశాలి అధికారం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం ఎంతో ధైర్యంతో ముందడుగు వేసి ప్రజల కోసం పని చేసిన నేత అలాంటి వ్యక్తులు చరిత్రలో చాలా అరుదుగా మాత్రమే ఉంటారని పేర్కొన్నారు.



సామ్రాజ్యవాదానికి ఎదురొడ్డి పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అతి చిన్న వయసులోనే అనేక ఆటుపోట్లు ఎదురుకున్నారు, ఆ మహనీయుని అడుగుజాడల్లో నేడు ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, గట్ల రవీంద్ర (హైటెక్ రామ్), ఎన్టీఆర్ నగర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు *రేణుక, రాజు నాయక్, అక్బర్, పెద్దవూర సైదులు, షేక్ నబీ, మామిడి రామ కృష్ణ గౌడ్, లింగ స్వామి గౌడ్, పగిళ్ళ భూపాల్ రెడ్డి, దుబ్బాక శేఖర్, యాదవ రెడ్డి, యాదయ్య, ఏవి రావు, వెంకటరమణ రెడ్డి (రాజు), జహంగీర్, రఘువర్ధన్ రెడ్డి, మాధవి, కందుకూరి సుదర్శన్, సమ్మద్, చంద్రమౌళి, గునుగంటి రమేష్ గౌడ్, నరసింహా యాదవ్, మహమ్మద్, వెంకటేష్, పాషా, పాండు, పటేల్, మంచుకొండ శ్రీనివాస్, కర్రే కృష్ణ, పున్న కృష్ణయ్య, సందీప్, గణేష్, మోహన్ రెడ్డి, వెంకట్, సాయి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

* **అతి త్వరలో 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**
* **ప్రతి మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి..**
* **పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్‌చెరు ఏప్రిల్ 5 (భారత శక్తి) : నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని..ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల చొప్పున 75 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పాటు.. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు, బిల్డర్ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఐదు మున్సిపాలిటీలు ఉండటం మూలంగా శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుతో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, నిధుల కేటాయింపులు, ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు కుమార్ గౌడ్, జనార్ధన్, సుష్మ, ప్రమీల, సుమలత, కమిషనర్లు దశరథ్, వెంకటరామయ్య, తిరుపతి, అజయ్ రెడ్డి, వెంకట కిషన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్, హరీష్ రెడ్డి, డిఈ వెంకటరమణ, కౌన్సిలర్ అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్..

* **సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు.**

పటాన్‌చెరు ఏప్రిల్ 5 (భారత శక్తి) : రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి, ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని నీలం మధు కి వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు ప్రభుత్వ నిధుల కోసం, అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా, తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజుల నుండి జేసీబీ యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు గారి ఉదారతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపుడెక్క నుండి విముక్తి పొందుతుండటంతో, మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని, తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం,అర్జున,సాయిలు,మత్స్యకారులు, పటాన్చెరు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి
# అండగా నిలిచిన నీలం మధు ముదిరాజ్..

* **సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు.**

పటాన్‌చెరు ఏప్రిల్ 5 (భారత శక్తి) : రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి, ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని నీలం మధు కి వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు ప్రభుత్వ నిధుల కోసం, అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా, తన సొంత నిధులతో



యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజుల నుండి జేసీబీ యంత్రాలను రంగంలోకి దించి చెరువును శుభ్రం చేయిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు గారి ఉదారతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపుడెక్క నుండి విముక్తి పొందుతుండటంతో, మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని, తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం,అర్జున,సాయిలు,మత్స్యకారులు, పటాన్చెరు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ.. 100 రోజుల యాక్షన్ ప్లాన్



ఆంధ్రప్రదేశ్, ఏప్రిల్ 05(భారత శక్తి): రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'నీటి భద్రతసాగునీటి సంఘాల బాధ్యత' పేరుతో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా నేడు రాష్ట్రంలోని సాగునీటి సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, రాబోయే 100 రోజుల ప్రణాళికపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభ సూచికగా, సీఎం చంద్రబాబు రేపు (ఏప్రిల్ 6) తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు.

*** 100 రోజుల కార్యాచరణ.. సాగునీటి సంఘాలకు కీలక బాధ్యతలు**

నీటి భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమంలో రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ వారికి కీలక బాధ్యతలు అప్పగించారు. "ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకోవాలి, ప్రతి బొట్టును సంరక్షించుకోవాలి, భూగర్భ జలాలను పెంచాలి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇరిగేషన్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశు సంవర్థక శాఖలు సమన్వయంతో పనిచేసి సాగునీటి సంఘాలకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. నీటి భద్రతను సాధిస్తే మిగిలిన అన్ని రంగాల్లో అభివృద్ధి దానంతట అదే సాధ్యమవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

*** పక్కా ప్రణాళికతో పనులు.. జులై 14 డెడ్‌లైన్**

ఈ 100 రోజుల కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ప్రభుత్వం స్పష్టమైన షెడ్యూల్‌ను ప్రకటించింది. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు.

>> ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15 వరకు: చేపట్టాల్సిన పనుల గుర్తింపు.

>> ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 20 వరకు: గుర్తించిన పనులకు పరిపాలనా అనుమతుల మంజూరు.

>> ఏప్రిల్ 21 నుంచి జూలై 9 వరకు: క్షేత్రస్థాయిలో పనుల అమలు.

>> జూలై 10 నుంచి జూలై 14 వరకు: పూర్తి చేసిన పనులపై నివేదికల సమర్పణ.

>> ఈ షెడ్యూల్ ప్రకారం 'మిషన్ అప్రోచ్'తో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సీఎం అధికారులకు, సాగునీటి సంఘాల సభ్యులకు సూచించారు.

*** అన్నమయ్య జిల్లా స్ఫూర్తితో.. భూగర్భ జలాల పెంపే లక్ష్యం**

నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపులో అన్నమయ్య జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. 'జలధార' పేరుతో ఆ జిల్లాలో చేపట్టిన చర్యలు అద్భుత ఫలితాలనిచ్చాయని, స్థానిక జలవనరులను వినియోగించుకుని, చెరువులను నింపి భూగర్భ జలాలను గణనీయంగా పెంచారని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటున 8.7 మీటర్ల లోతున ఉన్న భూగర్భ జలాలను, కనీసం 1.5 మీటర్ల మేర పైకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. వేసవికి ముందు 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల లోతులోనే భూగర్భ జలాలు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.

*** పూడికతీత నుంచి వాటర్ బడ్జెట్ వరకు.. చేయాల్సిన పనులివే**

ఈ 100 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫీడర్ ఛానెళ్లను శుభ్రం చేయడం, చెరువులు, కాల్వల్లో పూడిక తీయడం, గుర్రపు డెక్కను తొలగించడం వంటి పనులను వెంటనే చేపట్టాలన్నారు. దీనివల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, వరద ముంపును కూడా అరికట్టవచ్చని తెలిపారు. అవసరమైన చోట చెక్ డ్యాంలకు మరమ్మతులు చేయడం, కొత్త నిర్మాణాలు చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా, ప్రతి సాగునీటి సంఘం తమ పరిధిలో 'వాటర్ బడ్జెట్' తయారు చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, అవసరాలపై స్పష్టమైన అంచనాతో ముందుకు సాగాలన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

*** కరవు రహిత రాష్ట్రమే ధ్యేయం.. ప్రాజెక్టుల పూర్తిపై దృష్టి**

కొద్దిపాటి శ్రద్ధ పెడితే రాష్ట్రంలో నీటి సమస్యను అధిగమించి, కరవు రహిత రాష్ట్రంగా మార్చవచ్చని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాయలసీమ ఎడారి అవుతుందని అన్నారని, కానీ నేడు హార్టికల్చర్ హబ్‌గా మారిందని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలో ప్రారంభించిన హంద్రీ నీవా, గాలేరునగరి, తెలుగు గంగ వంటి ప్రాజెక్టులతో పాటు, నేడు పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ సంకల్పమని పునరుద్ఘాటించారు. గతేడాది (2024 మే నుంచి 2025 మే వరకు) ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రంలో భూగర్భ జలాలు 2.20 మీటర్ల మేర పెరిగాయని, అంటే సుమారు 200 టీఎంసీల నీటిని అదనంగా భూమిలో ఇంకించగలిగామని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ 100 రోజుల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో మెగా బస్ టెర్మినల్!

హైదరాబాద్, ఏప్రిల్ 05(భారత శక్తి): హైదరాబాద్ నగర వ్యవస్థను ఆధునికీకరించే దిశగా టీజీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేస్తోంది. జీడిమెట్ల సమీపంలోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. నగరంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సుల వల్ల తలెత్తుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ఈ టెర్మినల్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం ఇటీవలే టీజీఎస్ఆర్టీసీకి 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ స్థలంలో అంతర్రాష్ట్ర, సిటీ బస్సుల కోసం వేర్వేరు టెర్మినల్స్ నిర్మించనున్నారు. ఇందులో భాగంగా సుమారు 30 ఎకరాలను అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల కోసం, మరో 20 ఎకరాల్లో ఆధునిక సౌకర్యాలు, షాపులతో కూడిన సిటీ బస్ టెర్మినల్ నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడి నుంచే నగరంలోని అన్ని ప్రాంతాలకు బస్సులు నడపనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 10 ఎకరాల్లో ఎలక్ట్రిక్ బస్సు డిపో, 15 ఎకరాల విస్తీర్ణంలో ఈవీ బస్సుల కోసం ప్రత్యేక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఈ బృహత్ ప్రణాళిక పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చితే హైదరాబాద్ శివారు ప్రాంతం నుంచి నగర రవాణా వ్యవస్థ మరింత పటిష్టం కానుంది.

## హైకోర్టు కొత్త భవనం.. శంకుస్థాపన చేసిన సీజేఐ

హైదరాబాద్, ఏప్రిల్ 05(భారత శక్తి): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్ 2 భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఆదివారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ, ఒక కోర్టు సముదాయాన్ని నిర్మించడం అంటే కులమతాలకు అతీతంగా ప్రజల కోసం ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించడమేనని అన్నారు. "ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరులకు చివరి ఆశ, నమ్మకం న్యాయస్థానమే. అటువంటి న్యాయస్థానాన్ని నిర్మించే అవకాశం మా ప్రభుత్వానికి రావడం అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త హైకోర్టు భవనం ప్రజాస్వామ్యానికి ఒక ప్రతీకగా నిలుస్తుందని, న్యాయం కోసం వచ్చే పేదలు, బలహీనులకు భరోసా ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2027 డిసెంబర్ నాటికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'టీఆర్ఎస్' పేరుతో కవిత కొత్త పార్టీ?

హైదరాబాద్, ఏప్రిల్ 05(భారత శక్తి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో వేగం పెంచారు. ఈ నెల 25వ తేదీన పార్టీని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ఆమె, దానికి 'తెలంగాణ రాష్ట్ర సమితి' (టీఆర్ఎస్) పేరును పరిశీలిస్తున్నట్లు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. "పాత పేరు, కొత్త జెండా, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తాను" అని ఆమె చెప్పడం ఈ చర్చకు మరింత బలాన్నిచ్చింది. దీంతో తెలంగాణ ఉద్యమంతో ముడిపడిన పేరును కవిత సొంతం చేసుకోబోతున్నారా? అనే ఉత్కంఠ నెలకొంది. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ పార్టీ, 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మారడంతో ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఎవరైనా వాడుకోవచ్చని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో పాటు టీఆర్ఎస్ పేరుతో ముడిపడిన భావోద్వేగాలను తనవైపు తిప్పుకోవాలనేది ఆమె వ్యూహంగా కనిపిస్తోంది. అయితే, పార్టీ పేరు టీఆర్ఎస్ అయినా జెండాలో మాత్రం గులాబీ రంగు ఉండదని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల పునాదిపై నడుస్తుందని, 'బిహార్ సిద్ధాంతాలకు' తమ పార్టీలో చోటుండదని స్పష్టం చేశారు. పార్టీ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ జాగృతి బృందం ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో ప్రక్రియ ప్రారంభించింది. తమకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీ అని కవిత ప్రకటించారు. అదే సమయంలో బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా ఆమె అభివర్ణించారు. పార్టీ ఆవిర్భావం రోజున అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి, ఉద్యమకారులతో కలిసి వేదికను పంచుకుంటామని తెలిపారు. డీఎస్పీ విశారదన్ మహరాజ్‌తో కలిసి పనిచేస్తామని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సిద్దిపేట లేదా గజ్వేల్‌లో మహిళా రిజర్వేషన్లు అమలైతే అక్కడి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కవిత సూచనప్రాయంగా తెలిపారు. ఆడబిడ్డకు ఓటేయడం అనేది ఒక ఎమోషన్ అని వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కేసు కొట్టివేతను ఉద్దేశిస్తూ.. "అదృష్టవంతుడిని ఎవరూ ఆపలేరు, ప్రకృతి నాకు సహకరిస్తోంది" అని ఆమె అన్నారు. భగవద్గీతలో ఉన్న నీతి ప్రకారం యుద్ధం చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇదే సమయంలో చంద్రబాబు నాయుడు కష్టపడి పనిచేస్తారని, పార్టీ నిర్మాణంలో టీడీపీ చాలా బలంగా ఉంటుందని ప్రశంసించడం గమనార్హం.

## మళ్ళీ ఇరాన్ ఆయిల్: కేంద్రం గ్రీన్ సిగ్నల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 05(భారత శక్తి): పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో భారత్ తిరిగి ఇరాన్ నుంచి ముడి చమురు కొనుగోళ్లను ప్రారంభించింది. సుమారు ఏడేళ్ల విరామం తర్వాత ఇరాన్ నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా ప్రకటించింది. అమెరికా ఒత్తిడి కారణంగా 2019 మే నెల నుంచి భారత్, ఇరాన్ నుంచి చమురు దిగుమతులను నిలిపివేసిన విషయం తెలిసిందే. పశ్చిమాసియాలో సరఫరా సమస్యలు తలెత్తినప్పటికీ, భారత రిఫైనరీలు తమకు అవసరమైన ముడి చమురును ఇరాన్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి చేసుకున్నాయని పెట్రోలియం శాఖ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. ఇరాన్ నుంచి దిగుమతులకు చెల్లింపుల విషయంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. ఇటీవలే అమెరికా, ఇరాన్‌పై ఉన్న ఆంక్షలను తాత్కాలికంగా సడలించడంతో ఈ కొనుగోళ్లకు మార్గం సుగమమైంది. రాబోయే నెలలకు దేశానికి అవసరమైన పూర్తిస్థాయి ముడి చమురు నిల్వలను ఇప్పటికే భద్రపరిచినట్లు ప్రభుత్వం భరోసా ఇచ్చింది. వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా 40కి పైగా దేశాల నుంచి చమురును దిగుమతి చేసుకునే వెసులుబాటు భారత కంపెనీలకు ఉందని వివరించింది. ఇదే క్రమంలో ఇరాన్ నుంచి 44,000 మెట్రిక్ టన్నుల లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ)ను కూడా భారత్ కొనుగోలు చేసింది. ఈ గ్యాస్‌తో కూడిన నౌక బుధవారం మంగళూరు పోర్టుకు చేరుకోగా, ప్రస్తుతం ఇంధనాన్ని అన్‌లోడ్ చేస్తున్నట్లు

## ఇరాన్ సంచలన నిర్ణయం
# రికార్డు స్థాయిలో నెట్ కట్!

టెహ్రాన్/దుబాయ్, ఏప్రిల్ 05 : టెహ్రాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత ఇరాన్‌లో విధించిన దేశవ్యాప్త ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్ ఐదో వారంలోకి ప్రవేశించింది. ఇది ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన జాతీయ స్థాయి ఇంటర్నెట్ షట్‌డౌన్‌గా రికార్డు సృష్టించిందని డిజిటల్ మానిటరింగ్ సంస్థ 'నెట్‌బ్లాక్స్' ఆదివారం వెల్లడించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో నెట్‌బ్లాక్స్ చేసిన పోస్ట్ ప్రకారం, ఈ షట్‌డౌన్ వరుసగా 37 రోజులుగా (864 గంటలకు పైగా) కొనసాగుతోంది. ఇంతటి తీవ్రతతో, ఇంత సుదీర్ఘకాలం పాటు కొనసాగిన ఘటన చరిత్రలో ఇదే మొదటిదని పేర్కొంది. గతంలో మయన్మార్, సూడాన్, కశ్మీర్ వంటి ప్రాంతాల్లో అంతరాయాలతో కూడిన లేదా ప్రాంతీయ షట్‌డౌన్‌లు ఉన్నప్పటికీ, సాధారణ ఇంటర్నెట్ సదుపాయం ఉన్న ఒక దేశం ఇంతకాలం పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఉండటం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ బ్లాక్‌అవుట్‌తో ఇరాన్ ప్రజలు ప్రపంచ ఇంటర్నెట్‌కు పూర్తిగా దూరమయ్యారు. ప్రభుత్వం ఎంపిక చేసిన వారికి మాత్రమే యాక్సెస్ ఇచ్చే 'వైట్‌లిస్టింగ్' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతరం ఇరాన్‌లోని లక్ష్యాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా పొరుగున ఉన్న గల్ఫ్ దేశాల్లోని వారి స్థావరాలపై ప్రతీకార దాడులకు దిగుతోంది. ఈ ఘర్షణల నేపథ్యంలో, ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలైన వీపీఎన్ (VPN), శాటిలైట్ కనెక్షన్లను కూడా ఉపయోగించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపించకపోవడంతో, ఇంటర్నెట్‌ను ఎప్పుడు పునరుద్ధరిస్తారనే దానిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత లేదు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహణ



సంగారెడ్డి, ఏప్రిల్ 05 (భారత శక్తి) : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.













హైదరాబాద్, ఏప్రిల్ 5 (భారతశక్తి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) నుండి విడిపోయి కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఎంఎంసీ లో అత్యంత కీలకమైన ఎల్బీనగర్ జోన్ ఇప్పుడు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎల్బీనగర్, సరూర్ నగర్, హయత్ నగర్, నాగోల్ వంటి నాలుగు ప్రధాన సర్కిళ్లలో పాలన పడకేసింది. సాక్షాత్తు స్థానిక ఎమ్మెల్యేనే అధికారుల వైఫల్యంపై రోడ్డెక్కి నిలదీసినా.. మీడియా సాక్షిగా అక్రమాలు బట్టబయలైనా.. ఇక్కడి అధికారుల తీరు మాత్రం 'చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు' తయారైంది. జోనల్ కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ఒకే గొలుసుకట్టుగా ఏర్పడి ప్రజాధనాన్ని నిలువునా దోచుకుంటున్నారు.

*** ట్యాక్స్ మాఫియా: రూ. 30 లక్షల పెనాల్టీ.. రూ. 10 లక్షల లంచంతో మాయం!**

రెవెన్యూ విభాగంలో జరుగుతున్న కుంభకోణాలు విస్తుగొలుపుతున్నాయి. హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నిబంధనల ప్రకారం రూ. 30 లక్షల పెనాల్టీ పడాల్సిన ఒక భారీ అసెస్మెంట్‌ను, సరూర్ నగర్ సర్కిల్ అధికారులు తమ పరిధిలోకి తీసుకుని 'సెటిల్' చేయడం గమనార్హం. కేవలం రూ. 10 లక్షల లంచం ఆశించి కొత్త అసెస్మెంట్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొట్టారు. కమర్షియల్ కాంప్లెక్స్‌లకు తక్కువ పన్ను వేస్తూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న ఈ 'ట్యాక్స్ సెటిల్మెంట్' వెనుక ఉన్న సూత్రధారులపై చర్యలేవి?

*** టౌన్ ప్లానింగ్: పర్మిషన్ ఒకటి.. నిర్మాణం మరొకటి!**

"బిల్డ్ నౌ" సాఫ్ట్వేర్ లో పారదర్శకత లేకపోవడంతో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి కూపంలో కూరుకుపోయింది. 'నీకు ఇంత నాకింత' అన్న చందంగా అనుమతుల జారీ సాగుతోంది.

* నిబంధనల ఉల్లంఘన: సరూర్ నగర్ హుడా కాంప్లెక్స్ ప్రధాన రహదారి వెంట కేవలం రెండు అనుమతులతో బహుళ అంతస్తుల భారీ కమర్షియల్ కాంప్లెక్స్ వెలుస్తున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు.
* రెసిడెన్షియల్ అనుమతులతో భారీ కమర్షియల్ నిర్మాణాలు : వనస్థలిపురం, బి.ఎన్.రెడ్డి నగర్ మెయిన్ రోడ్లపై నివాస గృహాల పేరుతో పర్మిషన్లు తీసుకుని, భారీ కమర్షియల్ షాపింగ్ మాల్స్ నిర్మిస్తున్నారు. సామాజిక కార్యకర్తలు ఆధారాలతో ఫిర్యాదు చేసినా 'ఫైళ్లు' కదలడం లేదంటే వసూళ్ల పర్వం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

*** ఎంటమాలజీ విఫలం: ఎమ్మెల్యేనే నిలదీయాల్సిన దుస్థితి!**

పారిశుధ్యం పడకేయడంతో దోమల నివారణలో ఎల్బీనగర్ జోన్ పూర్తిగా చతికిలబడింది. దోమల బెడద పై స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్వయంగా అసహనం వ్యక్తం చేస్తూ అధికారుల వైఫల్యాన్ని ఎండగట్టడం తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా నిరసన తెలుపడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. ప్రజాప్రతినిధుల విమర్శలనే పట్టించుకోని అధికారులు, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారు.

*** దిక్కులేని ఎల్బీనగర్ సర్కిల్.. గల్లీకో అక్రమ కట్టడం!**

ఎల్బీనగర్ సర్కిల్‌లో పరిస్థితి దారుణంగా ఉంది. గత కొన్ని నెలలుగా ఇక్కడి డిప్యూటీ కమిషనర్ సెలవులో ఉండటంతో పాలన స్తంభించింది. నాథుడు లేని ఈ సర్కిల్‌లో అక్రమ నిర్మాణదారులు పండగ చేసుకుంటున్నారు. ప్రతి గల్లీలోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నా, నివారించాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

*** జవాబుదారీతనం ఏది? జోనల్ కమిషనర్ మౌనం వెనుక మర్మమేమిటి?**

* టీజీ బిపాస్, బిల్డ్ నౌ, మున్సిపల్ కొత్త చట్టాలు త్వరితగతిన అనుమతులు అనే విషయాన్ని మరిచి జోనల్ కమిషనర్ రోజుల తరబడి పెండింగ్లో బిల్డింగ్ ఫైల్స్..!
* జోన్ మొత్తానికి అధిపతిగా ఉండి, అన్ని విభాగాలను సమన్వయం చేయాల్సిన జోనల్ కమిషనర్ తన బాధ్యతలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
* నిర్వీర్యమైన ఎస్టీఎఫ్ (STF): అక్రమ కట్టడాలను అరికట్టడానికి స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడంలో జోనల్ యంత్రాంగం విఫలమైంది.
* ఆర్టీఐ (RTI) అపహాస్యం: సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తే తప్పుడు సమాచారం ఇవ్వడం లేదా దాటవేయడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారింది.
* మౌనమే సమాధానమా?: మీడియాలో ఆధారాలతో కథనాలు వచ్చినా, పారదర్శకతను మింగేస్తున్న అధికారులపై విచారణ జరిపించకపోవడం వెనుక పెద్ద ఎత్తున 'వాటాల' పంపిణీ జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఎల్బీనగర్ జోన్ మున్సిపల్ కార్యాలయం ఇప్పుడు పౌర సేవల కేంద్రంగా కాకుండా, సెటిల్మెంట్ల కేంద్రంగా మారింది. ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణ జరిపించకపోతే, ఈ జోన్ అక్రమ నిర్మాణాలకు, అవినీతికి శాశ్వత చిరునామాగా మారడం ఖాయం. అధికారులారా.. ఇకనైనా నిద్ర మేల్కొంటారా? లేక అక్రమార్కుల అండతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూనే ఉంటారా?










# కిడ్నీ బాధితుడికి
# రూ. 3 లక్షల ఆర్థిక సాయం

*** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసీ మంజూరు**

ఎల్బీనగర్, ఏప్రిల్ 5: భారత శక్తి : కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న సైదాబాద్ సాయిరాం కాలనీకి చెందిన బ్రహ్మయ్యకు ప్రభుత్వ పథకం కింద రూ. 3 లక్షల విలువైన ఎల్ఓసీ (రుణ హామీ పత్రం) మంజూరైంది. అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న బ్రహ్మయ్య కుటుంబం.. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి దర్పల్లి రాజశేఖర్ రెడ్డిని కోరారు.

*** ప్రభుత్వ ఆసరా**

బాధితుడి పరిస్థితిపై స్పందించిన రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి రూ. 3 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను ఆదివారం బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

*** పేదలకు అండగా..**

ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..




ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. సాయం పొందిన బాధితుడు, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కీసర గుట్టలో సూర్యకిరణాల అర్చన
# శ్రీ భవానీ రామలింగేశ్వరునికి దివ్య స్పర్శ

*** శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామివారిని తాకిన సూర్యకిరణాలు.**

*** "ఓం నమో భగవతే రామలింగాయ" నినాదాలతో మార్మోగిన ఆలయం.**

కీసర, ఏప్రిల్ 05 (భారతశక్తి): కీసర గుట్టలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం అరుదైన ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది సాయంత్రం సూర్య భగవానుడు తన కిరణాలతో గర్భాలయంలోని శ్రీ స్వామివారిని తాకిన దృశ్యం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తింది.ఆలయ గర్భగుడిలోకి నేరుగా ప్రవేశించిన సూర్యకిరణాలు శ్రీ రామలింగేశ్వరస్వామి విగ్రహాన్ని స్పర్శించడంతో ఆలయ ప్రాంగణం భక్తి నినాదాలతో మార్మోగింది."ఓం నమో భగవతే రామలింగాయ" అంటూ భక్తులు జపాలు చేస్తూ దివ్య క్షణాన్ని ఆస్వాదించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తాటకం వెంకటేష్ శర్మ మాట్లాడుతూ సూర్య కిరణాలు స్వామివారిని తాకడం అత్యంత పవిత్రమైన దివ్య సంఘటనగా పేర్కొన్నారు.ప్రతి ఏడాది ఇలాంటి అరుదైన దర్శనం లభించడం భక్తులకు అదృష్టమని,ఈ సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు తరలి రావడం ఆనందదాయకమన్నారు.ఈ అరుదైన దృశ్యాన్ని



దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తి భావం వెల్లివిరిసింది.ఈ దివ్య దర్శనం పొందడం తమ అదృష్టమని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ,స్వామివారి ఆశీస్సులు పొందారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.